


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 31 అక్టోబర్ 2025

పేజీలు 15





# నిధులు మింగేస్తున్నారు..

## ఆసుపత్రిలో ఏమి జరుగుతోంది..

రోగులకు కనీస సౌకర్యాలు కరువు......

ఇటీవల జరిగిన సమావేశంలో ఆసుపత్రి పెద్దలను నిలదీసిన జిల్లా కలెక్టర్

నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నలు

తెల్ల ముఖం వేసిన అధికార త్రయం....

ఏ పరికరం కావాలన్నా దాతల వైపు ఆశతో చూడాల్సిన పరిస్థితి

ఎందుకీ దౌర్భాగ్యం....



**అనంతపురం నగరంలోని ఉమ్మడి జిల్లాలకు ఏకైక అతిపెద్ద ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. రోజుకు మూడు వేల నుంచి 5 వేల మందికి వైద్య సేవలను అందిస్తున్నారు. వీటికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో భారీ ఎత్తున నిధులు అందుతున్నాయి. వీటికి అదనంగా ఇతర పరికరాలను కూడా పెద్ద ఎత్తున ఆయా ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయి. ఇంత ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం కనీస వసతులు కరువయ్యాయి.**

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

ఆసుపత్రి ప్రాంగణం అంటేనే భయపడే దౌర్భాగ్యమైన పరిస్థితికి ఇక్కడి అధికారులు దిగజార్చారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఉన్న దుష్టశక్తుల కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే భయపడే నీచనికి దిగజార్చారు. కేవలం సినిమాలో చూపినట్లు అంతంత మాత్రపు వ్యవహారాలను అధికారులకు ఇటు ప్రజా ప్రతినిధులకు చూపుతూ వారిని కూడా మభ్య పెట్టే కేటుగాళ్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పూర్తిగా ఆరితేరిపోయారు.

**నిధుల అవకతవకలపై జిల్లా కలెక్టర్ సీరియస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఈనెల 15వ తేదీన గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. కానీ వైద్య ఆరోగ్యశాఖ పై పూర్తి అవగాహన కలిగిన జిల్లా కలెక్టర్ ఏకంగా ఇక్కడి అధికార త్రయాన్ని ఉత్తికి ఆరేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చిన నిధులు ఎన్ని ఖర్చు చేసిన వ్యయం ఎంత.... అసలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తున్న నిధులను ఏమి చేస్తున్నారంటూ వరుస ప్రశ్నలతో వారిని నిలదీశారు. మీరు చెప్పే సమాధానాలకు ఇక్కడ ఉన్న లెక్కలకు కనీస పొంతన కూడా లేకపోవడం తో ఆయనకు తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. దీంతో తప్పుడు లెక్కలతో ఆసుపత్రి వ్యవహారాన్ని మొత్తం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విషయాన్ని ఆయన గమనించారు. ఇలా అయితే కుదరదని మరో నెలలోపు మరో సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏడాది క్రితం రెండు కోట్ల వ్యయం తో అభివృద్ధి పనులను చేయాలని ఆదేశించారు. కానీ వాటికి సంబంధించి బిల్లులను సమర్పించారే తప్ప పనులను మాత్రం ఏమాత్రం చేయలేదని తీవ్రమైన విమర్శలు ఉన్నాయి. అయితే ఆ నిధులు ఏమయ్యాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది.

04



# ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహణ..

ఆరు అర్జీలను స్వీకరించిన అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్మన్, జెసి శివ నారాయణ శర్మ

అహుడ సమీక్షలో అధికారులకు చైర్మన్ ఆదేశాలు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని అహుడ చైర్మన్ టీసి వరుణ్ స్పష్టం చేశారు. విస్తృతమైన అహుడ పరిధి ఉన్నందున సమస్యల పరిష్కారానికి అహుడ కార్యాలయంలో ప్రతి గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఆరు అర్జీలు వచ్చాయి. వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అహుడ అధికారులను ఆదేశించారు. అనంతరం అహుడా కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. అహుడా పరిధిలోని

మిగతా 2లో



బండారు భరోసా....

# "సున్నిత"ంగా ఎంపీపీకి లైన్ క్లియర్...

ఆ ఒక్క ఎంపిటిసి జంప్‌తో కుదేలైన వైసీపీ శ్రేణులు

ఎంపీటీసీల డుమ్మా కొట్టడంతో వీగిన అవిశ్వాసం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:**

ఎప్పుడెప్పుడా అంటూ వైసీపీ, టీడీపి పార్టీలకు హై టెన్షన్ పెట్టిన ఎంపీపీ అవిశ్వాస తీర్మానం ఆఖరికి ఎంపీటీసీల డుమ్మా కొట్టడంతో వీగిపోయింది. నిబంధనల ప్రకారం 12 గంటల సమయం కావస్తున్న

04


హిందూపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

# ఉపశమనం కోసం తాగితే.. 'మత్తు'వస్తోంది!

కల్లు తాగితే.. మతిస్థిమితంలోకి జారుకొంటున్నారు !!

అసలు 'కల్లు' ఏం కలుపుతున్నారు..ఏముందో

వారం రోజుల్లో గ్రామాల్లో తీవ్ర గందరగోళం

కల్లు సేవించిన మహిళల వింత ప్రవర్తన ?

70 మందికి వరకు ఆస్పత్రిపాలు

కల్లు వ్యాపారులపై చర్యలు తీసుకోరా ?

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :**

ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి...అమ్మవారు పోసిన సమయంలో కల్లు తాగితే సలువ చేస్తుంది.. అమ్మవారు త్వరగా దిగిపోతారని..మూఢ నమ్మకంతో గ్రామాల్లోని పెద్దలు చెబుతారు. కానీ ఇటీవల కాలంలో కల్లు అంటే 'మత్తు'గా మారింది. పలు గ్రామాల్లోని మహిళలు సైతం కల్లు సేవించి మత్తులో జోగుతున్నారు. అసలు కల్లు అంటే మత్తు పదార్థంగా మారిందంటూ పలు గ్రామాల వాసులు గగ్గోలు పెడుతున్నారు. **వివరాల్లోకి వెళ్తే..**

మిగతా 3లో



## 17 పరిశ్రమలకు రూ.12.46కోట్లు

# మంజూరు..

## జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను సమీక్షించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులను సత్వర మంజూరు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన రాయితీలను సమీక్షించి పెట్టుబడి రాయితీ కింద 17 పరిశ్రమలకు గాను రూ. 12.46 కోట్లు మంజూరు చేశారు. ఐడిపి పాలసీ పథకం కింద అమ్మకం పన్ను రాయితీ రూ.1.10 కోట్లు, టెక్స్టైల్ పాలసీ పథకం ద్వారా వడ్డీ రాయితీ పథకం ద్వారా రూ.16.18 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నవంబరు 14,15 తేదీలలో

మిగతా 2లో

## ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి

» మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ టౌన్షిప్, ఎంఐ జీ లేఔట్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. అహుడ ఆధ్వర్యంలో నగరంలో పింక్ టాయిలెట్లు నిర్మించేందుకు పనులు ప్రారంభించాలన్నారు. అహుడ పరిధిలో అక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ టీసి వరుణ్ ఆదేశించారు. కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కెఎండి ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, సరస్వతి, డిఇ రేవంత్, జెపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 17 పరిశ్రమలకు రూ.12.46కోట్లు మంజూరు..

» మొదటి పేజీ తరువాయి

విశాఖ పట్టణంలో జరిగే "పార్టనర్షిప్ సమ్మిట్"కు సంబంధించిన అవగాహన ఒప్పందాలు, భూమి పూజలు, పరిశ్రమల ప్రారంభోత్సవాల గురించి సమీక్షించారు. జిల్లా నుంచి పార్టనర్షిప్ సమ్మిట్ లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఐదు పరిశ్రమలు, భూమి పూజకు సిద్ధంగా ఉన్న ఏడు పరిశ్రమల గురించి సమీక్షించారు. ఏపీఐఐసీ కి సంబంధించిన పరిశ్రమల ప్రగతి, వాటికి సంబంధించిన అంశాల గురించి సమావేశంలో చర్చించారు. హిందూపురం నందు గ్రీన్ కో కంపెనీ నిరుద్యోగులకు సోలార్ ల్యాబ్ ట్రైనింగ్ కు సంబంధించిన పరికరాలు ఇన్స్టాల్ చేయడానికి ఆమోదం తెలిపారన్నారు. వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఎల్ డి ఎం రమణ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## విశ్వశాంతి నగర్‌లో వేగంగా సూపర్ క్లోరినేషన్, పారిశుద్ధ్య పనులు

**- పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో పి. దివాకర్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రభావితమైన రుద్రంపేట పంచాయితీ విశ్వశాంతి నగర్ లో గురువారం సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ పనులను మండల ఎంపీడీవో పి. దివాకర్, గ్రేడ్ 1పంచాయితీ అధికారి యూ.హిదయతుల్లా దగ్గరుండి వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించారు. కాలనీలోని తాగునీటి ట్యాంకు, మురికి కాలువలను శుభ్రం చేయించి.. క్లోరినేషన్ చల్లించారు. వర్షపు నీరు నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం , దోమలు పెరగకుండా అబేట్ కెమికల్ పిచికారి చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఇంజనీరింగ్ సహాయకులు కులశేఖర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది చందన, సరోజమ్మ, రవికుమార్ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఈ కేవైసి తప్పకుండా చేయించుకోవాలి

**డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీలో గురువారం డ్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష కూడేరు మండలంలో ఆకస్మిక తనిఖీ చేశారు.అలాగే తిమ్మాపురం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనిని క్షేత్రస్థాయిలో మస్టర్ లను వెరిఫికేషన్ చేయడం జరిగింది తదనంతరం మరుట్ల-2 లో క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్నటువంటి ఈ-కేవైసీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలి లేదా శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, టి ఏ అనిల్ కుమార్ సంబంధిత గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన వాలంటీర్లు




**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ :** కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం గురువారం గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామం నందు జాతీయ సేవా పథకం యూనిట్ -3 ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వీరాపురం ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రాయదుర్గం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్ పాఠశాల విద్యార్థులకు, వాలంటీర్లకు అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో ముఖ్యంగా దోమలు అభివృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ,మెదడువాపు, చికెన్ గున్యా మొ" వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఇంటి నుండి వీటిని పాలద్రోలే పద్ధతులు చేపట్టాలన్నారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై ప్రజలకి చక్కగా వివరించాలన్నారు. అదేవిధంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్యాంసన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరింత ఉత్సాహంతో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి గ్రామానికి మంచి చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ మాట్లాడుతూ వీరాపురం గ్రామంలో ప్రతి గ్రామం ప్రతి ఇంటిలోనూ వర్షాకాలం, చలికాలం, ఎండాకాలాలలో వచ్చే ఆయా వ్యాధుల గురించి హెల్త్ ఆఫీసర్ల ద్వారా పొందిన జ్ఞానాన్ని వాలంటీర్లు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం వాలంటీర్లు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు ర్యాలీగా వీధుల్లో తిరుగుతూ ప్రజలకు ఇళ్ల ముందు ఉన్న నీటి నిల్వలు గురించి వాటి వల్ల సంభవించే వ్యాధుల గురించి వివరిస్తూ కొందరి ఇళ్ల ముందు పాత డ్రమ్ముల్లోనూ, పాత ప్లాస్టిక్ డబ్బాల్లోనూ నీరు నిలిచి దోమ లార్వాలు విపరీతంగా పెరుగుతున్న దృశ్యాలను చూయించి వాటిని పారబోయించి దోమ వ్యాపించే విధానం పైన, దోమల వ్యాప్తిని అరికట్టే విషయాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులు గురించి తెలియజేశారు. ఈ మొత్తం కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్, మలేరియా వ్యాధి సూపర్వైజర్లు ఎర్రిస్వామి రవి ,రాజు సూర్యనారాయణ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హేమలత, కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బాబు, గురుమూర్తి, కిరణ్ జక్కల,వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.నారాయణ వాలంటీర్లు, ఉపాధ్యాయులు హనుమంతప్ప, విశ్వనాథ్, మోహన్ బాబు, గ్రామ సర్పంచ్ నాగరాజు పంచాయతీ కార్యదర్శి లింగరాజు, ప్రశాంత్,సుకుమార్, ప్రభుదాస్ పాల్గొన్నారు.






## హవ్వ... నవ్విపోదురు గాక... కామాంధునికి కాలవ మద్దతా?

**జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దేవుడి తరువాత స్థానంలో ఉంటూ అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడిన అనంతశయన ను ఎలా అర్చకత్వం చేయడానికి సిఫారసు చేస్తున్నారని, హవ్వ నవ్వి పోదురు గాక... కామాంధుడికి కాలవ మద్దతా? అంటూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఎద్దేవాచేశారు. అర్చకత్వం నుండి తొలగించిన అనంతశయనుడిని తిరిగి అర్చకుడిగా నియమిం చడానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సిఫారసు చేయడాన్ని ఖండిస్తూ ఆయన బీఎస్పీ పార్టీ నాయకులతో కలిసి గురువారం మీడియాతో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గం, డి.హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆంజనేయస్వామి దేవాలయ అర్చకుడు అనంతశయన రాసలీలలకు పాల్పడి ఆలయాన్ని అపవిత్రం చేశాడని తన భార్యే స్వయంగా అర్చకుడి రాసలీలలపై ఫోటోలు వీడియోలు మీడియాకు విడుదల చేయడం, అనంతయ్య తన అర్చకత్వానికి రాజీనామా చేయడం అప్పట్లో సంచలం రేపిందన్నారు. జిల్లాలోనే ప్రసిద్ధి గాంచి, భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న వ్యాసమహర్షి ప్రతిష్ఠిత మురడి ఆంజనేయస్వామి దేవాలయం పవిత్రమైన పుణ్యక్షేత్రం. అలాంటి పుణ్యక్షేత్రంలో పవిత్రంగా పూజలు చేయాల్సిన అర్చకుడు అపవిత్రతకు ఒడిగట్టాడు. పూజా కార్యక్రమాలు చేయాల్సిన పూజారి పూజాది కార్యక్రమాలకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ ఆవరణలో ఉన్న గదుల్లోనే అనంతయ్య తనకు నచ్చిన అమ్మాయిలతో శయనించాడు. కాదు కాదు.... రాసలీలలకు పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా రాసలీల వీడియోలను, ఫోటోలను తానే స్వయంగా తీసి, తన ఫోన్లో సంక్షిప్తం చేసుకున్నాడు. అంతటితోను ఆగలేదండోయ్... రాసలీలలు సల్పిన అమ్మాయిలకు ఆ వీడియోలు, ఫోటోలు పంపి బ్లాక్ మెయిల్ కూడా చేశాడు. ఇది నేను చెప్పడం లేదని నాగరాజు దెప్పి పొడిచారు. ఈ భాగోతం అంత స్వయాన తన భార్య అయిన స్రవంతి 2022 జూలై 12న బహిర్గతం చేసింది. తల్లితో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసి, మీడియాకు వీడియోలు, ఫోటోలు విడుదల చేసింది. దీంతో భక్తులు, ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో రాసలీలల అనంతయ్య అర్చకత్వానికి రాజీనామా చేసారు. చేసిన పాపానికి ప్రాయశ్చిత పడిన అనంతయ్య సోదరులు కూడా అర్చకత్వం నుండి తప్పుకున్నారు. తదనంతర పరిణామాల్లో అనంతశయన అన్న రామాంజనేయులుకు అర్చకత్వ బాధ్యతలు అప్పగించారు. రాసలీలల అనంతశయనుడు మాత్రం ఆలయంలోకి రాకూడదని షరతు విధించారు. అలాంటి కామాంధుడికి తిరిగి అర్చకత్వ బాధ్యతలు అప్పగించడానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సిఫారసు చేస్తూ దేవాదాయశాఖ కమీషనర్ కు లేఖ రాయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గతంలో ప్రసిద్ధ వేంకటేశ్వర స్వామి దేవాలయ విగ్రహాలను తొలగించి అపవిత్రతకు పాల్పడ్డారని, అర్ధరాత్రి 60 మంది గర్భగుడిలోకి ప్రవేశించిన విషయాలు బహిర్గతం అయినా ఆ ఘటనకు పాల్పడిన వ్యక్తినే ఆలయ కమిటీ చైర్మెన్ గా నియమించడం ఎమ్మెల్యే కాలవకే చెల్లిందన్నారు. అధికారం ఉంటే ఏమైనా చేయగలం అనే సందేశాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సమాజంలోకి తీసుకెళుతున్నారా? అని ఆగ్రహించారు. అశ్లీల ఆర్చకు డు అనంతశయనను సిఫారసు చేయడానికి ఎమ్మెల్యే ఎంత డబ్బు తీసుకున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు ప్రశ్నించారు. హిందూ సాంప్రదాయానికి మాయని మచ్చగా నిలిచి, ఆలయానికి వచ్చిన భక్తులను వశపరచుకుని రాసలీలల సల్పిన నీచాతి నీచుడైన అనంతశయనుడికి తిరిగి ఆలయ అర్చకత్వ బాధ్యతలు అప్పగించి, సమాజానికి ఏ సందేశం ఇస్తున్నారని నిలదీశారు. అనంత శయనకు అర్చకత్వ భాధ్యత అప్పగించాలనే నిర్ణయాన్ని ఎమ్మెల్యే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనంతశయనుడి రాసలీలల గురించి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మరియు మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళతామని హెచ్చరిం చారు. అంతటితో ఆగకుండా మురడి ఆంజనేయ స్వామి దేవాలయం ముందు ఆందోళన చేపడతామని వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కుళాయప్ప, జిల్లా కమిటీ సభ్యులు హరిప్రసాద్, మడకశిర ఇంచార్జి హిందీవర్, అనంతపురం నగర అధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యక్షులు జిలాన్ భాష, కార్యదర్శి కరూరు హుసేన్ తదితరులు హెచ్చరించారు.

## కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్‌లో జీవాలు పశువుల క్రయ-విక్రయాలు

**నేడు జీవాలు సంత ప్రారంభం**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కృషితో, స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మార్కెట్ కమిటీ పాలక మండలి నిర్ణయించింది. ఈ మేరకు దొడగట్ట రోడ్డులోని మార్కెట్ యార్డ్ లో గొర్రెలు, మేకలు మరియు పశువుల సంతలను ఏర్పాటు చేసి, క్రయ-విక్రయాలు చేయిస్తాము. సంతకు అవసరమైన సదుపాయాలు కల్పించామని కళ్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.లక్ష్మి దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం 7గంటలకు స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుగారు జీవాల సంతను లాంఛనంగా ప్రారంభిస్తారు. అదేవిధంగా శనివారం ఉదయం 7గంటలకు వివిధ రకాల పశువుల సంత జరుగుతుంది. కావున కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మరియు కళ్యాణదుర్గం మండలాల రైతులు, వ్యాపారస్తులు జీవాలు, పశువుల సంతలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



# త్రీ వీలర్స్ అందించేందుకు ఇంటర్వ్యూలు

**ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాలో అర్హుల ఎంపికకు చర్యలు**

**వికలత్వం ఉన్నవారికి అర్హత పరీక్షలు నిర్వహించిన ఆర్థోపెడిక్ విభాగం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఆత్మారాం**

**అర్హులైన వారికి అందించేందుకు కృషి**

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ఆర్థోపెడిక్ విభాగంలో గురువారం ఉదయం జిల్లాలో అర్హులైన వికలాంగులకు మూడు చక్రాల ద్విచక్ర వాహనాలను అందించేందుకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఆత్మారాం అర్హులైన వారికి పరీక్షలను నిర్వహించి వారిలో అర్హత ఉన్న వారిని అర్హులుగా గుర్తించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చొరవతో ప్రత్యేకంగా ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లా లో అర్హులైన వికలాంగులను గుర్తించేందుకు ఎంపీ



అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు వారికి అర్హత ప్రమాణాలను పరిశీలించడం జరిగిందని ఆయన వెల్లడించారు. జిల్లా లో మొత్తం 5 మందికి రూ. 1.50 లక్షల వ్యయం తో వికలాంగులకు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వారికి త్వరలోనే వాటిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, వైద్య ఆరోగ్యశాఖ ఏడి గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం అడ్డుకున్న వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు!!



**చిన్న వయసులో వివాహం ఆరోగ్యపరమైన, చట్టపరమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిక!!**

**యువతలో చైతన్యం నింపుతున్న మానవతా సీఐ!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బాల్యవివాహాన్ని సకాలంలో అడ్డుకుని, చిన్నారి భవిష్యత్తును కాపాడిన వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు!! మరోసారి మానవతకు నిదర్శనంగా నిలిచారు!! స్థానికంగా ఉన్న మహిళ పోలీస్ తోను సచివాలయ పోలీసులతోనూ చైల్డ్ వెల్ఫేర్ అధికారులతోనూ సంఘటన స్థలానికి వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆయన, అక్కడ జరుగుతున్న బాల్యవివాహాన్ని నిలిపివేశారు. బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరిస్తూ సంబంధిత కుటుంబాలకు సీఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు!! "చిన్న వయసులో వివాహం చేసుకోవడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు మాత్రమే కాకుండా చట్టపరమైన చర్యలు కూడా ఎదుర్కోవలసి వస్తుంది. బాలల విద్య, భవిష్యత్తు ముఖ్యం పెళ్లి కాదు" అని సీఐ వెంకటేశ్వర్లు వారికి సర్ది చెప్పారు. ఇక యువతలో పెరుగుతున్న అజాగ్రత్త, తప్పుడు నిర్ణయాల వల్ల బాల్యవివాహాలు మళ్లీ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు!! సమాజంలో అవగాహన కల్పించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖ మాత్రమే కాదు, ప్రతి పౌరుడు కూడా బాల్యవివాహాల నివారణలో భాగస్వామి కావాలని సీఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# లింగమనల్లి లో శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని లింగమనల్లి గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ప్రారంభించారు... గ్రామంలో నూతనంగా నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని రూ. 5.6లక్షల వ్యయంతో మండల అభివృద్ధి నిధులతో నిర్మించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో హామీల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.. రాబోయే పంచాయతీ ఎన్నికలలో అఖండమైన మెజార్టీని కూటమి భ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఆర్ఎంసి చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కాదులూరు మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మురిడీ గంగాధర్, మొండి మల్లికార్జున, నాయకులు కుమార గౌడ, మా కాశి వెంకటేశులు, బీరుగూడా తిప్పేస్వామి, కనిగిరి వస్నూరుస్వామి, మా కాసి నల్లయ్య పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన బొమ్మన దీక్షిత



శింగనమల,మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం అనే అంశంపై శింగనమల నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నార్పలలో నిర్వహించిన పోటీల్లో శింగనమల మండలం సోదనపల్లి జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థిని బొమ్మన దీక్షిత 9వ తరగతి ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు కృష్ణయ్య,నారపరెడ్డి లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో నియోజకవర్గంలోని 6 మండలాల నుండి 18 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. నవంబర్ 26న అమరావతిలో జరుగు మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా పాల్గొనే అవకాశం బొమ్మన దీక్షితకు లభించడంపై శింగనమల మండల ఎంఈఓ నరసింహరాజు, నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# నవంబర్ 4న మండల స్థాయి చెకుముకి సంబరాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగు మండల స్థాయి చెకుముకి సంబరాలను నవంబర్ 4న నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.పి.చిత్తప్ప,కె.వీరరాజు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 8,9,10 వ తరగతికి చెందిన విద్యార్థులు ముగ్గురు ఒక టీం గా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని,ఈ విధంగా మొత్తం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో 272 టీంలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొంటున్నారని వారు తెలియజేశారు.వీరంతా కూడా ఈనెల 18న పాఠశాల స్థాయిలో జరిగిన చెకుముకి సంబరాల్లో మొదటి స్థానంలో వచ్చిన వారని అన్నారు.విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే ఉద్దేశం తో ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా జరుగుతుందని వారు అన్నారు.మండల స్థాయిలో జరిగే చెకుముకి సంబరాల్లో ప్రతి మండలం నుంచి ప్రభుత్వ హైస్కూల్స్ నుంచి ఒక టీం ను,ప్రైవేట్ హై స్కూల్స్ నుంచి ఒక టీం ను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# ఉపశమనం కోసం తాగితే..'మత్తు'వస్తోంది

›› మొదటి పేజీ తరువాయి



కల్లు తాగి వింతగా ప్రవర్తిస్తున్న వృద్ధ మహిళ

శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గంలోని శాసనకోట, కొడిగేనహళ్లి, శ్రీ రంగరాజుపల్లి, గోరవనహళ్లి, చౌళ్లూరు గ్రామాలు, హిందూపురం నియోజకవర్గంలోని పరిగి మండల వాసులు వారంరోజులుగా తీవ్ర గందరగోళం ఉన్నారు .ఆయా గ్రామాల వాసులు ఈ కల్తీ కల్లు తాగడం వల్ల వింతగా ప్రవర్తిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో రోజులుగా ఈ కల్లు తాగుతున్నప్పటికీ గత వారం రోజులుగా ఈ వింత ప్రవర్తనతో కుటుంబ సభ్యులు కొందరిని ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఈ వింతగా ప్రవర్తిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ఈ కల్లు కారణంగానే తమ ప్రాణాల మీదికి తెస్తోందని, తాగిన మైకంలో మహిళలు విచిత్రంగా ప్రవర్తించడం, వారిలో వారే మాట్లాడుకోవడం చేస్తున్నారు. రెక్కాడితే కానీ..డొక్కాడని అతి సామాన్య ప్రజలు ఈ కల్తీ కల్లుకు బలవుతున్నారు. అన్నీంటా తామున్నామంటూ ముందుకు వచ్చే ఆయా సంఘాలు మరి ఇప్పుడు ఎక్కడికి వెళ్లాయో నంటూ పలువురు వాపోతున్నారు. కూలి బతుకులతో వాటాలకు అలవాటు పడ్డ అధికారులకు కల్లు అమ్మకం దారులకు దాసోహం కావాల్సిందేనా? అంటూ ఆయా గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కల్లు తాగి వింతగా మాట్లాడుతున్న వారి సంఖ్య దాదాపు 70 మందికి పైగా ఉన్నారని, ప్రస్తుతం వారంతా హిందూపురంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. విచ్చల విడిగా వెలసిన కల్లు దుకాణాల యజమానులు నెలకొల్పి కల్తీ కల్లు అమ్ముతున్నారని ఆయా గ్రామాల వాసులు ఆరోపిస్తున్నారు. పెనుకొండ,హిందూపురం నియోజకవర్గంలోని కొందరు ఎక్సైజ్ అధికారులు ఈ కల్లు యజమానులకు అండగా ఉన్నారని, వారికి మామూళ్లు అందుతున్నాయని, అందుకే కల్లు యజమానులు ఆడిందే ఆటగా..ఈ కల్తీ వ్యాపారం కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. కల్లు కారణంగానే తమ జీవితాలు బుగ్గి పాలు కాకముందే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు కల్లు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని పెనుకొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల వాసులు కోరుతున్నారు.

# ముగిసిన సి. ఏ.ఎస్. ఇంటర్వ్యూలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో మూడు రోజుల పాటు అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్లకు నిర్వహించిన కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ఇంటర్వ్యూలు గురువారం ముగిశాయి. సివిల్ విభాగం అధ్యాపకులకు పదోన్నతికై కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీం క్రింద ఇంటర్వ్యూలను గవర్నర్ నామినిగా వివిధ బోర్డ్ ఆఫ్ మెంబర్స్ చైర్మేన్లు, సబ్జెక్ట్ నిపుణులు, వివిధ అనుభవజ్ఞులైన ఆచార్యుల చేత ఇంటర్వ్యూలు నిర్వహించారు.

# గంగవరం ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలు ఎంపికలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలు ఎంపికలు, మండల స్థాయి అండర్ - 14 మరియు 17 బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలు మరియు ఎంపికలు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంగవరం నందు నిర్వహించారు. మండలంలోని 10 పాఠశాలలు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా గుత్తి డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ గంగవరం పాఠశాలకు విశిష్టమైన చరిత్ర ఉన్నదని ఈ పాఠశాలలో ఏ కార్యక్రమము తలపెట్టిన దిగ్విజయంగా పూర్తవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని ప్రపంచంలో క్రీడాకారులకు అత్యంత స్థానం కలిగి ఉన్నారని, ప్రస్తుతం ప్రభుత్వం క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ ఇస్తున్నదని, అందుకే చదువుతోపాటు క్రీడలలో రాణించి మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు మరియు ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి వెంకటరాముడు, వెంకటేష్, పిడిలు గోపాల్ రెడ్డి, తిమ్మరాజు, రాఘవేంద్ర, పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులు శుక్రవారం ఉదయం 9 గంటలకు కేసీజీహెచ్ ఎస్, కళ్యాణదుర్గంలో జరిగే డివిజనల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.


# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

**- టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్**



పామిడి, రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని తెలుగు తమ్ముళ్లకు టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ సూచించారు. మండలంలోని వంకరాజుకాలువలో గురువారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల అకస్మాత్తుగా తనిఖీ



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు పశు వైద్యశాల ను జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్ గురువారం అకస్మాత్తుగా తనికి చేశారు రికార్డులను పరిశీలించి సిబ్బంది కి తగుసూచనాలూ ఇచ్చారు తరువాత కూడేరు నందు రామనాయూడూ చెందిన ఎన్ ఎల్ యం యూనిట్ నందు పరిశీలించారు ఇందులో అనంతపురం ఉపసంచాలకూలూ డాక్టర్ రమేష్ రెడ్డి ఏడి సుబ్రమణ్య మ్, పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు. వి ఏ ఇమ్రాన్ బాషా ఏ హెచ్ ఏ లూ రామంజి ..దామోదర్ పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో నగర కమిషనర్ బాలస్వామి



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్: రోజువారి పారిశుధ్య పనుల పర్యవే క్షణలో భాగంగా నగర కమి షనర్ బాలస్వామి ఈరోజు, గడియారం స్తంభం రోడ్డు వద్ద, పారిశుధ్య కార్మికులు కాంపాక్టర్ ద్వారా చెత్త సేకరిస్తున్న పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా కమలానగర్ మరియు పోలీస్ కాంప్లెక్స్ ప్రదేశాలలో ఉన్నటువంటి కాలువలలో పూడికలను తీసివేసే పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సదరు శానిటేషన్ ఇన్స్పెక్టర్ 3వ సర్కిల్ వారికి కమిషనర్ ఆదేశించారు. తదుపరి టవర్ క్లాక్ ఫ్లైఓవర్ రోడ్డు, నడిమివంక, బళ్లారి బైపాస్ రోడ్డు, కళ్యాణ దుర్గం బైపాస్ రోడ్డు మరియు రాంనగర్ ప్రధాన రహదారులలో జరుగుతున్నటువంటి పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించడం జరిగినది.

### అన్నా క్యాంటీన్ పరిశీలించిన కమిషనర్ బాలస్వామి



తదుపరి బళ్లారి రోడ్డు నందుగల అన్నా క్యాంటీన్ ను సందర్శించి అల్పాహార నాణ్యతను, అన్నా క్యాంటీన్ పరిసరాల శుభ్రత మరియు సమయపాలన అంశాలను కమిషనర్ బాలస్వామి పరిశీలించారు

# నిధులు మింగేస్తున్నారు...

▸▸ మొదటి పేజీ తరువాయి



క్యాజువాలిటీ ఏఎంసీ ఓపి విభాగానికి సంబంధించి చిన్నపాటి పనులను చేసి భారీ మొత్తంలో నిధులను దోచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరిలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారిని కనుసన్నలలో ఈ వ్యవహారం అంతా అత్యంత చాకచక్యంగా చక్కబెట్టినట్లుగా విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు గత కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా 25 లక్షల అందించారు. వాటిని తమ ఇష్టం వచ్చినట్లుగా వినియోగించుకుని తమ క్యాబిన్లను సిద్ధం చేశారు తప్ప ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఇంగిత జ్ఞానాన్ని మరిచిపోయారు. కేవలం నామమాత్రపు వ్యవహారమే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా లో ఉన్నారని మాట తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుగుణంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రత్యేకంగా 45 లక్షల రూపాయలను కేటాయించారని లెక్కలు చూపారు. కానీ అక్కడి ఓ ప్రధాన అధికారిని తమకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని సమావేశానికి ముందు రోజు పెద్ద ఎత్తున యుద్ధమే కొనసాగింది. ఇద్దరు ఉన్నతాధికారిణులు ఏకంగా దాడులకు పాల్పడే స్థాయికి వ్యవహారం జరిగిందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగుల బాగోగుల కోసమే నిధులను కేటాయిస్తున్న ఇక్కడి అధికారులు మాత్రం వారి పేరుతో వీరు జల్సాలకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో కూడా పూర్తిస్థాయిలో నిజం ఉందనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా తమ దౌర్భాగ్యమైన పనులను మానుకొని ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడండి అంటూ కోరుతున్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించండి

### ఎంపీడీవో జిలాన్ భాష



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది విధులను బాధ్యతగా చేపట్టి పనులలో పురోగతి సాధించాలని ఎంపీడీవో జిలాన్ భాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధి సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించి కూలీల ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని ప్రతి గ్రామంలోని కూలీలకు పనులు కల్పించాలని ఆయన తెలియజేశారు. సిబ్బందిలో ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని అందువలన ప్రతి ఒక్క సిబ్బంది శ్రద్ధతో విధులు నిర్వహిస్తూ ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేయాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జాబ్ కార్డ్ కలిగి ఉన్న కూలీలకు ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. ఈకేవైసీ పూర్తి చేసిన తదనంతరం కూలీలకు పనులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందువలన సిబ్బంది పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ నందు 100 మంది కూలీలు పనికి వచ్చే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది అందరూ సమన్వయంతో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా వెళ్లి పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు.









## రక్తదానం జీవదానం చేసిన
# అనంతపురంలో పోలీస్ వీరులు!!

### మానవతకు రక్షకులుగా నిలిచిన అనంతపురం పోలీసులు.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : విధులు నిర్వహించడం అంటే కేవలం చట్టం అమలు చేయడం కాదు మనిషి ప్రాణం కాపాడడమూ పోలీసుల విధుల్లో భాగమే అని నిరూపిస్తున్నారు అనంతపురం జిల్లా పోలీసులు. ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు కాపలా కాస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు పోతున్న వారికి తమ రక్తాన్ని దానం చేసి, జీవన దాతలుగా మారుతున్నారు. రక్తదానం ద్వారా మానవత్వానికి అర్థం చెప్పిన పోలీసులు అనేకమంది ప్రాణాలను నిలబెట్టారు. అరుదుగా దొరికే "బి నెగిటివ్" రక్తం అవసరం ఉన్నప్పుడు ముందుగా స్పందించే వీరుల్లో ముందున్నారు, హెడ్ కానిస్టేబుల్ కమల్ భాష, ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేసి ఎన్నో ప్రాణాలను కాపాడారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ గిరి, 36 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. పోలీస్ కానిస్టేబుల్ దాసు, 26 సార్లు రక్తదానం చేసి అశ్రువులు తుడిచారు. కానిస్టేబుల్ లతీఫ్, 25 సార్లు రక్తదానం చేసి మానవతా చిహ్నంగా నిలిచారు. ఇవ్వాళ్టి వేగవంతమైన ప్రపంచంలో ప్రతి ఒక్కరు తమ జీవితాలపై దృష్టి సారిస్తుంటే, ఈ నలుగురు పోలీసులు మాత్రం "మానవత్వం" అనే విలువను ప్రాణాల కంటే ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. జిల్లాలో ఎక్కడైనా రక్తం కోసం ఎవరైనా విరివిగా సహాయం కోరినా, ముందుగా స్పందించే వీరు కేవలం రక్తదాతలు కాదు. జీవితదాతలు. వీరిని చూసి ప్రేరణ పొందుతున్న, ఎంతోమంది పోలీసులు కూడా రక్తదానం సేవలో పాల్గొంటున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ నలుగురు పోలీసుల సేవా తపనకు ప్రజలు, అధికారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.










## బండారు భరోసా....
# "సున్నిత"ంగా ఎంపీపీకి లైన్ క్లియర్...

▸▸ మొదటి పేజీ తరువాయి

వైసీపీకి సంబంధించిన 12 మంది ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలోనే ఉన్నారు. అవిశ్వాస తీర్మానానికి బలం లేకపోవడంతో ఆఖరికి మా పార్టీకి సంబంధించిన ఎంపీటీసీ శిరీషను కనిపించడం లేదంటూ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్యకు రాతపూర్వకంగా పిర్యాదు సమర్పించారు. గత మూడు రోజులు కంటే ముందు నుంచి మాకు ఫోన్లో అందుబాటులో ఉన్న ఎంపీటీసీ శిరీష మాకు టచ్ లో లేకుండా పోయిందని... స్థానిక జడ్పిటిసి సభ్యుడు నీలం భాస్కర్ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశాడు.

**బండారు భరోసా... సున్నితంగా ఎంపీపీ లైన్ ప్లేయర్ -**

రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న 13 మంది వైసీపీ ఎంపీటీసీ లతో బలంగా కనిపించినప్పటికీ... టిడిపి, వైసిపిలలో ఇంటిపూరు మాత్రం తప్పలేదు. వైసీపీలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం టిడిపికి కాస్త కలిసి వచ్చే అంశం, అలాగని అవిశ్వాస తీర్మానానికి మరో రెండు రోజుల ముందు ఓ టిడిపి ఎంపీటీసీ అందుబాటులో లేకుండా పోవడం కాస్త టిడిపిని కలవర పెట్టిన.. స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఇంటిపోరు నుండి చాకచక్యంగా బాధ్యత తీసుకొని .... తన గెలుపుకి తన వంతు సహకరించి, తన వెంట నడిచిన ప్రస్తుత ఎంపీపీ దాసరి సునీత అవిశ్వాసం వీగిపోయే లా... ఎమ్మెల్యే భరోసా కల్పించడంలో బండారు శ్రావణి శ్రీ సక్సెస్ అయ్యారని ఆ పార్టీ నాయకులే చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా గత వైసిపి, టిడిపి ప్రభుత్వాలలో దాసరి సునీత ఐదు సంవత్సరాలు ఎంపీపీగా కొనసాగుతుం దని అటు టిడిపి వర్గాలు, ఎంపీపీ వర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## నేనున్నా... రైతన్నకు అన్యాయం చేస్తే
# చూస్తూ ఊరుకోను!

### పప్పుశనగ విత్తనాలు తక్షణ సరఫరా జరగాల్సిందే...

### అధికారులను హెచ్చరించిన మాజీమంత్రి సాకే శైలజనాథ్

శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : ఏదైనా ఓర్చుకుంటా అన్నం పెట్టే అన్నదాతకు అన్యాయం చేస్తానంటే చూస్తూ ఊరుకోనని మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఏపీ సీడ్స్ అధికారులను తనదైన రీతిలో హెచ్చరించారు. గురువారం రైతులకు జరుగుతున్న అన్యాయం, కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై పుట్లూరులో రైతన్నలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. పప్పుశనగ విత్తనాల పంపిణీపై స్పష్టత ఇవ్వని వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఎందుకు శింగనమల ప్రాంతంలో రైతన్నలకు పప్పు శనగ పంపిణీ చేయలేదని ప్రశ్నించడంతో వ్యవసాయ అధికారులు ఇండెంట్ ఏ పంపలేదని సమాధానం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సీడ్స్ అధికారులు తూతూ మంత్రంగా పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయడం రైతన్నలకు లబ్ధి మాత్రం శూన్యం అన్నది స్పష్టంగా అర్థం అవుతుందని ఆవేదన చెందారు. రైతన్నలకు రాయితీతో విత్తన పప్పుశనగ పంపిణీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్న కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా పుట్లూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ , రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులతో బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా వారు పుట్లూరు గ్రామానికి చేరుకోగానే మండల అధ్యక్షుడు పొన్నపాటి మహేశ్వరరెడ్డి పెద్ద ఎత్తున్న కార్యకర్తలతో ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం రైతన్నల పట్ల చేస్తున్నా అన్యాయాలపై పుట్లూరు ప్రధాన రహదారుల్లో నినాదాలు చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయంలో చేరుకొని అధికారులు వచ్చేంత వరకు కార్యాలయం బయటే బైఠాయించారు. అనంతరం అధికారులకు రైతుల సమస్యల పట్ల వినతి పత్రం అందించి పప్పుశనగ విత్తనాలు వెంటనే రైతులకు ఇవ్వాలని లేనిఎడలా రైతన్నలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతన్నల పట్ల శాపం గా మారిందన్నారు. రైతన్నలు విత్తనాల కొరకు రోడ్లపైకి రావడం, యూరియా కొరకు రోడ్లపైకి రావడం, ధర్నాలు చేయడం జరుగుతుందన్నారు. అసలు వర్షాకాలం అయిపోవచ్చినా కానీ ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఎక్కడ పప్పు శనగ విత్తనాలు అందించక పోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైన రైతుల పట్ల మీ వ్యతిరేక ధోరణిని మార్చుకోని వెంటనే పప్పు శనగ అందించాలని లేకపోతే రైతుల పక్షాన నిలబడి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు అన్యాయం చేస్తూనే ఉందన్నారు. వర్షాకాలంలో విత్తుకోవాల్సిన పప్పు శనగ విత్తనాలను వర్షాలు అయిపోయాక అందిస్తే ఏమి లాభమన్నారు.రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కూటమి నేతలు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి తరిమెల గోకుల్ రెడ్డి, మడుగుపల్లి నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర వాలంటీర్ కార్యదర్శి ఇల్లూరు జయరామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర,మాజీ కన్వీనర్ నాగేశ్వరావు, మడ్డిపల్లి సుధాకరెడ్డి, కడవకల్లు విశ్వనాథ్ రెడ్డి, అరటివేముల శ్రీనివాసరెడ్డి, ఎల్లుట్ల శేఖర్, దోసలేడు నరసింహారెడ్డి, శివారెడ్డి,జిల్లా యువజన నాయకులు సోహైల్, గవ్వల సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జయంతి వేడుకల నిర్వహణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తిలో ఈ ఏడాది నవంబర్ నెలలో శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు పెద్ద ఎత్తున జరగనుండగా, ప్రభుత్వం వైపు నుంచి జయంతి వేడుకల నిర్వహణకు మంత్రులతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 6 మంది మంత్రులతో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ, శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శ్రీ సత్యసాయి జయంతి




వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే 10 కోట్ల రూపాయలను విడుదల చేయగా, పట్టణంలో పలు అభివృద్ధి పనులు సాగుతున్నాయి. శ్రీ సత్యసాయిబాబా సత జయంతి వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు ఉపరాష్ట్రపతి, పలు రాష్ట్రాలు చెందిన ముఖ్యమంత్రిలు, కేంద్ర మంత్రులతోపాటు, పలువురు గవర్నర్లు, దేశ విదేశాల భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది శతజయంతి వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ప్రధానమంత్రి తో పాటు పలువురు కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రిలు వస్తున్న నేపథ్యంలో పుట్టపర్తిలో కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం ఆరు మంది మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జీవో విడుదల చేసింది.

# పర్యవేక్షణ లోపం, విధులకు డుమ్మా కొడుతున్న సచివాలయ సిబ్బంది

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మండల వ్యాప్తంగా గల సచివాలయంలో పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని మండల సిపిఐ నాయకులు శ్రీనివాసులు తెలిపారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో గురువారం స్థానిక గ్రామ సచివాలయాన్ని పరిశీలిం చగా ఒకే ఒక వ్యక్తి విధులకు హాజరు కావడం గుర్తించడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సేవలు ఒకేచోట ప్రజలకు అందించాలన్న ఆలోచన తో గత వైకాపా ప్రభుత్వం గ్రామ సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయాలను పర్యవేక్షించే అధికారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోవడం ఒక్కో శాఖ కు సంబంధించిన వ్యక్తిని సంబంధిత శాఖ పర్యవేక్షిం చడంతో సమన్వయం లోపించి సచివాలయ సిబ్బంది విధులకు సక్రమంగా



హాజరు కావడం లేదన్నారు. గ్రామ సచివాలయాలలో పర్యవేక్షణాధికారి లేక పోవడంతో సచివాలయాల సిబ్బంది ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ విధులకు హాజరవుతున్నారని, ప్రభుత్వ నిర్దేశిత పనివేళలో సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయన్నారు. సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ వారికోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. సంబంధిత సిబ్బంది పనివేళలో కార్యాలయాలలో ఉండేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని తెలిపారు. అధికారులు సచివాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నేటికీ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయలేదన్నారు. కార్యాలయం పనివేళలో హాజరు కాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గం పోటీలు గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఇందులో కదిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. మొదటగా వ్యాసరచన పోటీల నుంచి ముగ్గురు, వకృత్వ పోటీల నుంచి ముగ్గురిని ఎంపిక చేసి వారి మధ్య క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నంబులపూలకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి మొదటి స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థిని కదిరి నియోజకవర్గం నుంచి మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు చెన్న కృష్ణ, ఓబుల్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, కన్వీ నర్ నసీబ్ జాన్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 1న ముఖ్యమంత్రి చంద్రబాబు తలుపుల మండల పర్యటన

- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కందికుంట, జిల్లా కలెక్టర్, ఎస్పీ

**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామానికి నవంబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నారని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. 1న పెద్దన్నవారిపల్లి గ్రామంలో చేపట్టనున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారని చెప్పారు. అందులో భాగంగా గురువారం తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లిలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌లు పర్యటనా ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగే హెలిప్యాడ్ ప్రదేశం, ఫించన్ల పంపిణీ చేసే లబ్దిదారుల ఇళ్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్థానిక పోలీసులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటన మార్గం, హెలిప్యాడ్, పింఛన్ల పంపిణీ చేసే లబ్దిదారుల కాలనీలు, పార్కింగ్ ప్రాంతాల్లో సమగ్ర బందోబస్తు ఏర్పాట్ల చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వాహనాలు నియంత్రణ, ట్రాఫిక్, ఇతర అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి, పుట్టపర్తి ఆర్డీఓలు వీవీఎస్ శర్మ, సువర్ణ, కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి, ఎస్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## నిర్దేశిత లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలి

**ఏపీఎమ్ఐపి పిడి సుదర్శన్..**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్ :–** శ్రీ సత్యసాయి జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని ఏపీఎంఐపీ పిడి సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తిలోని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నందు ఏపీఎంఐపీ లో పనిచేస్తున్న డ్రిప్పు,స్ప్రింక్లర్స్ కంపెనీల డిసిఒలతో పిడి సుదర్శన్ రివ్యూ నిర్వహించారు. కమీషనర్ మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నిర్దేశిత లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కంపెనీ డీసీఓ లను ఆదేశించినారు.ఇందులో భాగంగా2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న మెటీరియల్ సప్లై, మెటీరియల్ సప్లై అయి ఇన్స్ లేషన్ పెండింగు ఉన్నటువంటి వాటికి ,ఇన్స్టాలేషన్ అయ్యి సీసీ లు కొట్టని వాటికి సీసీ లు అయ్యి ఫైనల్ ఇన్స్పెక్షన్స్ బ్యాలెన్స్ ఉన్నటువంటి వాటికి తొందరగా బ్యాలెన్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. 2025–26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి రైతుల వద్ద నుండి అప్లికేషన్ కలెక్ట్ చేయడము,పిఐఆర్ లు చేయడము,బిఓక్యు లు ప్రిపేర్ చేసి రైతుల వద్ద నుండి నాన్ సబ్సిడీ అమౌంట్ కలెక్ట్ చేయడం, మెటీరియల్ సప్లై చేయడము ఇవన్నీ క్రమ పద్ధతిగా జరగాలని,రైతుల వద్ద నుండి డీడీ లు నగదు రూపంలో గానీ ఫోన్ పే రూపంలో గానీ తీసుకోకూడదన్నారు.కేవలం ఫోన్ పే ఆన్లైన్ లింక్ ద్వారా మాత్రమే డీడీ లు కట్టించాలని ఆదేశాలు జారీ చేశారు.

# హిందూపురం ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన

## కృత్రిమ కల్లు వల్ల అస్వస్థతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఈ రోజు రాజకీయ పార్టీల ఐక్యవేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నేడు హిందూపురం దినపత్రికలో ప్రచురితమైన వార్తలకు స్పందిస్తూ, హిందూపురం మండలం చౌలూరు గ్రామం, పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి, మోద,గోరపల్లి, కొడిగనహళ్లి, శాసనకోట వంటి ప్రాంతాల్లో కృత్రిమ కల్లు సేవించి అనేకమంది మతిస్థిమితం కోల్పోయి వింతగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అస్వస్థతకు గురైన బాధితులకు సరైన వైద్యం అందించడంలో ప్రభుత్వం సహకరించాలని, అలాగే కలు యాజమాన్యం బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని నేతలు కోరారు. ఈ ప్రాంతాలకు కల్లు సరఫరా చేసే డిపోపై పై అధికారులతో విచారణ జరిపి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐని కోరారు. న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో ఆర్ఎస్‌పి పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, దళిత సమైక్య నాయకులు ఎస్.నారాయణ, ఎరుకుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు కే.శంకరయ్య, జై భారత్ భీమరావు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్, ఏపీ ఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కోడుమూరు నౌషాద్, ఆర్‌వైఎఫ్ హిందూపురం అధ్యక్షులు ఊట్కూర్ నరసింహమూర్తి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లో పిఎఫ్ ఫైల్ మిస్సింగ్..

## అధికారికి మెమో ఇచ్చిన పిడి శైలజ

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం హౌసింగ్ శాఖలో ఉద్యోగులకు సంబంధించిన ప్రోవిడెంట్ ఫండ్ ఫైల్ మిస్సైంది. అయితే అది కావాలనే ఓ అధికారి గత రెండు సంవత్సరాల నుంచి తన వద్ద ఉంచుకున్నట్లు కార్యాలయ వర్గాలు




చెబుతున్నాయి. ఇదే విషయాన్ని కొందరు ఉద్యోగులు పలుమార్లు ఆ అధికారిని అడగగా బూతు పురాణంతో అడిగిన వారి పై బెదిరింపులకు పాల్పడినట్లు వాపోయారు. అయితే ఈ విషయాన్ని పిడి దృష్టికి నేటి దినపత్రిక సూర్య తీసుకెళ్లగా.. సదరు ఉద్యోగికి గురువారం మేము ఇచ్చినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఏదేమైనప్పటికీ... ప్రభుత్వ శాఖలో పిఎఫ్ ఫైల్ మిస్ కావడం అంత ఆషామాషీ విషయం కాదు. మరి ఉన్నతాధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## తాడిమర్రి రామస్వామి వీధిలో రోడ్డు దుస్థితి

### మురుగు నీటితో ప్రజలు ఇబ్బంది



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలో రామస్వామి వీధి ప్రజలు రోడ్డు పరిస్థితితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా, వర్షం పడినప్పుడల్లా రోడ్డుపై నీరు నిల్వ అవ్వడంతో పాటు మురుగు నీరు కూడా కలిసి దుర్వాసన వ్యాపిస్తోంది. దీనివల్ల వాహనాలు నడపడం, పాదచారులు నడవడం కష్టసాధ్యమైంది. స్థానికులు ఇదే పరిస్థితి చాలా కాలంగా ఉంది. అధికారులు పలు సార్లు వచ్చి చూశారు కానీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారిలో పోస్ట్ ఆఫీస్ , ప్రభుత్వ కార్యాలయాలు , హాస్పిటల్లకు నిత్యం ప్రజలు పిల్లలు, వృద్ధులు ప్రతిరోజూ ఈ దారినే ప్రయాణించాల్సి రావడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలు వెంటనే మురుగు నీటి ప్రవాహం సరిచేసి రోడ్డు మరమ్మత్తు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులను కోరుతున్నారు. అందులో దోమల్ వృద్ధి చెంది, అవి కుట్టడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు . ఆరోగ్యం కోసం డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

## ఆచూకీ తెలపండి

### రూరల్ ఎస్సై శ్రీనివాసులు.



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : 28వ తేదీ రాత్రి సుమారు 7.00 గంటల సమయం లో ధర్మవరం నుండి బత్తలపల్లి వెళ్ళు రోడ్ లో గొట్లూరు గ్రామం బిండెల ఫ్యాక్టరీ వద్ద ఒక గుర్తు తెలియని వాహనం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి, వయసు సుమారు 50-55 సంవత్సరాలు ను గుద్ది అక్కడ నుండి వెళ్ళిపోయినది అని, ఈ ప్రమాదం లో అతనికి తీవ్ర గాయాలయినాయి అని, వెంటనే సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం అక్కడ నుండి అంబులెన్స్‌లో అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది అని, చికిత్స పొందుతూ నవంబర్ 30 ఉదయం అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అతని శవము అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూము నందు కలదు అని, చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 50-55 సంవత్సరాలు ఉంటాయని, బ్లూ కలర్ రైన్ కోట్, తెలుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ ప్యాంటు, కాఫీ కలర్ కట్ డ్రాయర్ వేసుకొని ఉండి బట్టలు మాసి ఉన్నవి అని తెలిపారు. అతని తలపై, గడ్డం పై సుమారు 1 ఇంచు తెలుపు , నలుపు వెంట్రుకలు కలవు, అతని వద్ద పేరు వివరాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు అని తెలిపారు. అతని గురించి వివరాలు ఏమైనా తెలిస్తే రూరల్ సీఐ 9440796832 లేదా ఎస్సై 94407 96834 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు

### ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్



చెన్నై కొత్తపల్లి (మేజర్ న్యూస్) : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, రామగిరి సర్కిల్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ చెన్నేకొత్తపల్లి నందు రోడ్డు ప్రమాద సూచిక బోర్డులను పరిశీలించి జాతీయ రహదారి ప్రధాన కూడలి నందు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, భారీ గేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు వేగాన్ని నియంత్రించే క్రమంలో ఈ వేగనియంత్రణ బోర్డులు అప్రమత్తం చేస్తాయి, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులు పై కఠిన చర్యలు తీసుకొని పడతాయని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సత్యనారాయణ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు పంపిణీ

రాప్తాడు మేజర్ న్యూస్ : ఓటరు నమోదుకు బి ఎన్ ఓ లో ఇంటింటికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలని తాసిల్దార్ విజయ కుమారి బి ఎల్ ఓ లకు సూచించారు . గురువారం తాసిల్దార్ విజయకుమారి బి ఎల్ ఓ లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదులో ఎలాంటి అవకాశాలు జరగకుండా పకడ్బందీగా మార్పులు చేర్పులు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు .

## ఫారం పాండ్ల పనులను పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఐ టీం

### వాటర్ షెడ్ పనులు సక్రమంగా నిర్వహిస్తే.. సత్ఫలితాలు

### స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం వద్ద నాబార్డ్ సహకారంతో జన జాగృతి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను గురు వారం ఆర్డబ్ల్యుఐ టీం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పరిశీలించారు.ఈ సందర్భంగా టీం ప్రతి నిధులు రాజమౌళి, సాంబశివ, అజయ్, యల్లప్ప, సురేష్ నాయుడు మాట్లాడుతూ వాటర్ షెడ్ పనులు సక్రమంగా నిర్వహించి నప్పుడే గ్రామీణ అభివృద్ధి దిశగా సత్ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. భూగర్భ జలాల పెరుగుదల, పచ్చదనం విస్తరణ, వ్యవసాయ ఉత్పాదకత పెరుగుదలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జన జాగృతి సంస్థ గత దశాబ్ద కాలంగా పెద్దపల్లి పరిధిలో చేపట్టిన ఫారం పాండ్లు, ఊట కుంటలు, చెక్ డ్యాములు, మట్టి కట్టలు, రాతి కట్టలు, మొక్కల పెంపకం, అటవీ అభివృద్ధి వంటి పనులను పరిశీలించిన అనంతరం గ్రామస్తులతో టీం సభ్యులు సంభాషించారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని, అటవీ సంరక్షణ తో పచ్చదనం విస్తరించి, వాతావరణం చల్లబడిందని తెలిపారు. అనంతరం ఒడ్డు మరవపల్లి గ్రామం వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్‌ను టీం సభ్యులు సందర్శిం చారు. డ్యామ్ నిండు గా నీటితో కళకళలాడుతుండటంతో టీం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి చెక్ డ్యాములు ప్రజలకు శాశ్వత మేలు కలిగిస్తాయని, భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రెడ్స్, జన జాగృతి, వాసన్, ఏపీ మాస్, ఎఫ్ఈ ఎస్, సిఎస్ఏ, టిం అనుబంధ సంస్థల ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఉజ్వల పథకమును సద్వినియోగం చేసుకోండి..

### లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు గోవిందు చౌదరి.

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ పరిధిలోని ప్రజలు ఉచిత ఉజ్వల పథకమును సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు గోవింద చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతగల వారందరూ కూడా మా కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తదుపరి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి ప్రకారం విచారణ జరిపి, అర్హత ఉంటే సత్వరమే ఉచిత ఉజ్వల పథకమును అనుమతిస్తామని తెలిపారు. ఈ ఉచిత ఉజ్వల పథకం పొందాలి అంటే ఎలాంటి వాహనాలు కలిగి ఉండరాదని, కుటుంబములోని ఏ ఒక్కరికి నెలకు పదివేల రూపాయలు ఆదాయం మించిన వారికి ఈ పథకం వర్తించదు అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండరాదని, ల్యాండ్ ఫోను, రిఫ్రిజిరేటర్ ఉండరాదని, 25 ఎకరాల పైబడి సొంత భూమితో పాటు నీటి వసతి కలిగిన వారికి వర్తించదని, ఐదు ఎకరాల పైబడి వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా వర్తించదని, 50వేల రూపాయలు పైబడి కిసాన్ క్రెడిట్ కార్డు కలిగి ఉన్నవారికి కూడా ఈ పథకము వర్తించదని తెలిపారు. ఇవన్నీ కాకుండా అర్హులైన వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు నాలుగు, రేషన్ కార్డ్ జిరాక్స్ ఒకటి, మహిళా ఆధార్ కార్డు జిరాక్స్ ఒకటి, మహిళా బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ 1, పూర్తి చిరునామా, రేషన్ కార్డు లోని కుటుంబ సభ్యులలో 18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ కార్డు జిరాక్స్ లు, ఎస్సీ ఎస్టీ కులాలవారు కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ఒకటి తప్పక సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు మా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## గిర్రాజు కాలనీ ప్రజా సమస్యలపై బీజేపీ చొరవ

### - మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు హరీష్ బాబు సందర్శన



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని గిరిరాజ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఆ కాలనీని స్వయంగా సందర్శించారు. సందర్శన సందర్భంగా హరీష్ బాబు స్థానిక ప్రజలతో సమీక్ష జరిపి, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ు వర్షాకాలంలో నిల్వవుతున్న నీటి సమస్య, పాడైపోయిన రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ లోపం, అలాగే కాలనీలో పెరిగిపోయిన జంగిల్ మరియు దాని వలన వ్యాపిస్తున్న దోమల సమస్యలపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన హరీష్ బాబు వెంటనే మునిసిపల్ అధికారులతో అక్కడికక్కడే సమావేశం నిర్వహించారు. కాలనీలోని రహదారుల మరమ్మత్తు, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్ పనులను అత్యవసరంగా ప్రారంభించాలంటూ అధికారులకు సూచించారు.ప్రజల ఇబ్బందులు, సమస్యలు తక్షణమే పరిష్కరించడం మన ప్రధాన బాధ్యత. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల సమస్యల పట్ల అత్యంత సున్నితంగా స్పందిస్తున్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి సమస్యకు సమగ్రమైన పరిష్కారం చూపించేందుకు కృషి కొనసాగుతుందని హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్శనలో బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి-ధర్మం మన సంస్కృతికి మూలాధారాలు : హరీష్ బాబు



### ప్రజలే స్వయంగా దేవాలయాలు నిర్మించడం సమాజానికి ఆదర్శం : హరీష్ బాబు

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : భక్తి, ధర్మం మన భారతీయ సంస్కృతిలో విడదీయరాని భాగాలు, ప్రజలు స్వయంగా తమ సొంత స్థలంలో దేవాలయాలను నిర్మించడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుండడం ఎంతో అభినందనీయం అని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ మండలం తుమపర్తి కాలనీలో చింతకాయల లక్ష్మీదేవి, చింతకాయల లక్ష్మయ్య తమ సొంత స్థలంలో స్వీయ నిధులతో శ్రీకృష్ణ భగవానుని ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించిన సందర్భంలో జరిగిన భూమి పూజా కార్యక్రమంలో హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "మన సంస్కృతి దేవాలయాల చుట్టూ తిరుగుతూ ఎదిగింది. ఆలయాలు కేవలం పూజాస్థలాలు మాత్రమే కాకుండా, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులు. ఇలాంటి పవిత్ర కార్యాలకు వ్యక్తులు ముందుకు రావడం సమాజంలో ధార్మిక విలువలను బలపరుస్తుంది," అన్నారు. హరీష్ బాబు చింతకాయల కుటుంబాన్ని అభినందిస్తూ, దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవ్వాలని శ్రీకృష్ణ భగవానుని ఆశీర్వాదాలు కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ఆంగజాల రాజు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ జయంతి

### - మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: భారతదేశపు ఉక్కు మనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల ను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జరుగు తున్న "జాతీయ ఐక్యతా దినోత్సవ" నిర్వహిస్తుండ దంలో భాగంగా ధర్మవరం పట్టణంలో శుక్రవారం ఘనంగా ఐక్యతా ర్యాలీ మంత్రి సత్య కుమార్ ము ఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రికార్యాలయంఇన్చార్జ్‌హరీష్‌బాబుపేర్కొన్నారు.

# భగవద్గీతపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోండి

- నేను దళిత హిందువునే
- హిందువుల మనోభావాలు దెబ్బతిని ఉంటే హిందూ సోదరుడుగా క్షమాపణలు తెలుపుతున్న
- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యాఖ్యలు



**మడకశిర, మేజర్ న్యూస్:** మోంథా తుఫాను ప్రభావంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను డైవర్ట్ చేసేందుకు వైఎస్ఆర్సిపి తనపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం వలన దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయని చెప్పానే తప్ప భగవద్గీత గురించి మాట్లాడలేదన్నారు. ం తాను కూడా దళిత హిందువునేననీ ఆయన తెలిపారు. మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డిలా ఇంట్లో ఒక మతం, బయట పదవుల కోసం మరో మతం ఆచరించే వ్యక్తిని కాదని ఆయన తేల్చి చెప్పారు.."గత రెండు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుకూల సోసిల్ మీడియా, మరికొన్ని యూటూబ్ చానల్స్ లో నేను భగవద్గీతని అవమాన, అగౌరవ పరిచినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. నేను ఎక్కడా కూడా భగవద్గీతను గాని, ఇతర మత గ్రంథాలను కించపరిచినట్లు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేవలం డా.బిఆర్ అంబేద్కర్ గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం మాత్రమే చేశానన్నారు. భగవద్గీత, ఖురాన్ వంటి మహా గ్రంథాల వలన దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు. కానీ రాజ్యాంగం వలన దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయని మాత్రమే చెప్పడం జరిగిందన్నారు.తాను ఎక్కడా భగవద్గీతను అవమానపరిచే వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రస్తుత పరిస్థితులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నటువంటి కార్యక్రమాలపై ప్రజలు హర్షిస్తున్న నేపథ్యంలో వాటిని డైవర్ట్ చేసేందుకు వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న కుట్రలో భాగంగా నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. నేను హిందూవుని, దళితుడినని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు టిటిడి పాలకమండలి సభ్యుడిగా అవకాశం ఇచ్చారన్నారు. నా నియోజికవర్గంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలని ఎనిమిది నిలల క్రితమే నేను లేఖ రాయడం జరిగిందన్నారు.. ముఖ్యమంత్రి రాష్ట్రంలో 5000 దేవాళయాలు నిర్మించాలని టిటిడిని ఆదేశిస్తే ఎక్కువ శాతం గుడులు దళితవాడల్లోనే నిర్మించాలని టిటిడి బోర్డుకి విజ్ఞప్తి చేశానన్నారు. కానీ కొన్ని వైసీపీ సోషల్ మీడియా, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు పనిగట్టుకొని నేను క్రైస్తవుడిని అని అసత్యపు ప్రచారం చేస్తున్నారన్నారు.. నేను పుట్టిన ఊరికి వెళ్ళి మా ఫ్యామిలీ గురించి పూర్తిగా విచారణ చేసుకోవచ్చు. నేను హిందువుడిని, వెంకటేశ్వర స్వామి భక్తుడినిఅని ఆయన తెలిపారు. వైసీపీ చేస్తున్న కుట్రలో భాగస్వామ్యం కావొద్దని నా హిందూ సమాజాన్ని కోరుతున్నానని ఆయన తెలిపారు. భగవద్గీతను నేను కించపరిచానని మీ మనోభావాలు దెబ్బతిని ఉంటే నేను ఒక హిందూ సోదరుడిగా హిందువులందరికి క్షమాపణలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.



## కొత్తచెరువు మార్కెట్ యార్డ్ సందర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ తో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం కొత్తచెరువు మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. పుట్టపర్తి మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం తర్వాత డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తొలిసారి మార్కెట్ యార్డ్ కి విచ్చేయగా, చైర్మన్ పూల శివప్రసాద్ పుష్పగుచ్ఛం అందించి దృశ్యాలువతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. సందర్శనలో భాగంగా, డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి యార్డులో ఉన్న గోదాములు మరియు నిరుపయోగంగా ఉన్న షెడ్ల ను పరిశీలించారు. అనంతరం, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్కెట్ యార్డులో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన విలువైన సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాంవలి, జయశ్రీ జ్యోతి ప్రసాద్, నంజప్ప, హేమావతి సుధీర్, సురేష్, మస్తానమ్మ, ప్రవీణ గోపీనాథ్ రెడ్డి, కిలారి శ్రీనాథ్, చాకలి నాగరత్న మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోటరీ, ఇన్నర్ వీల్ తరపున భవిత కేంద్రానికి ఐరన్ డోర్లు

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం ఎంజిఎం పాఠశాల సమీపంలోని భవిత కేంద్రానికి రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ సభ్యులు ఐరన్ డోర్లను అందించారు. గతంలో తలుపులు పగలగొట్టి దొంగతనాలు జరిగిన నేపథ్యంలో ఈ చర్యను తీసుకున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ డోర్లను ప్రారంభించి, దాతలు గోవర్ధన్ రెడ్డి, పవిత్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, లలిత, సూర్యనారాయణతో పాటు రోటరీ, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

### రైతు ఫిర్యాదుతో

## ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీలు

**అనుమతులు, బిల్లులు లేని రూ.26 లక్షలు విలువచేసే ఎరువులను సీజ్ చేసిన వ్యవసాయ అధికారులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కనకపల్లి మండలం బోయవాండ్ల కొట్టాల గ్రామం రైతు మోహన్ ఫిర్యాదుతో జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల కళ్యాణదుర్గం రోడ్డులోని ఎన్.ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ ,మండల వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ లు సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్స్ దుకాణంలో ధరల పట్టిక లో స్టాకును నమోదు చేయకపోవడం, స్టాక్ రిజిస్టర్ , బిల్లు బుక్కులు సక్రమంగా నిర్వహించకపోవడంతో మూడు కంపెనీలకు చెందిన ఎరువులను ప్రభుత్వము అనుమతి లేదనీ వ్యవసాయ అధికారులు గుర్తించారు. మూడు ఆటోలలో కోరమాండల్ కంపెనీ కి చెందిన 120 బస్తాల కాంప్లెక్స్ ఎరువు ఎటువంటి బిల్లులు లేకపోవడంతో రూ. 26 లక్షలు విలువ చేసే ఎరువులను సీజ్ చేసి.. మూడు ఆటోలను భద్రత కోసం రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. దుకాణదారునిపై తదుపరి చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్లో మండల వ్యవసాయ అధికారి ఏ. వెంకట్ కుమార్ ఫిర్యాదు చేశారు. దుకాణం దారునికి షోకాస్ నోటీస్ నోటీసును వ్యవసాయ అధికారులు అందజేశారు.వీటితోపాటు సోలమన్ 20 లీటర్ల,ఓబేరాన్ 9.5 లీటర్ల క్రిమి సంహారక మందుల కు ఇన్వాయిస్ లేకపోవడంతో రూ. 113150 విలువ చేసే క్రిమిసంహారక మందుల ను సీజ్ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.



### లో వోల్టేజీ సమస్య పరిష్కారం!

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకు కృతజ్ఞతలు

**మాజీ ఎంపీటీసీ లింగరాజు**



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 30:** మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామ ఎస్సీ కాలనీ నందు లో ఓల్టేజీతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి వెళ్ళడంతో స్థానిక మండల విద్యుత్ అధికారి సిద్దేశ్వర కు వెంటనే సమస్యను తీర్చాలని ఆదేశాలు జారీ చేయడంతో 16 కెవి ట్రాన్స్ఫారం మంజూరు చేయడం జరిగిందన్నారు. అందుకు గాను ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ మరియు స్థానిక మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి లకు దేవాగానపల్లి గ్రామ ప్రజల తరపున స్థానిక మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు లింగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘము ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, నాయకులు మల్లికార్జున, అంజనప్ప, శివన్న తదితరులు పాల్గొన్నారు.

### టూ వీలర్ దొంగతన కేసులో

# ముగ్గురు నిందితుల అరెస్ట్

### 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం



**హిందూపురం మేజర్ న్యూస్ హిందూపురం, శ్రీ సత్య సాయి జిల్లా అక్టోబర్ 30:** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ అధికారి శ్రీ సతీష్ కుమార్, %×ూ.ూ%. ఆదేశాల మేరకు, హిందూపురం డి.ఎస్.పి. శ్రీ కె.వి. మహేశ్ గారి పర్యవేక్షణలో హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ చంద్ర అంజినేయులు గారు మరియు సిబ్బంది చేపట్టిన ప్రత్యేక తనిఖీలలో టూ వీలర్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి మొత్తం 11 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల సమాచారం మేరకు, హిందూపురం రూరల్ మండలంలోని తూముకుంట చెక్‌పోస్ట్ వద్ద అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, ఒకే బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిని ఆపి, వాహన పత్రాలు అడిగారు. వారు ఎటువంటి రికార్డులు చూపించలేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని విచారించగా, ఆ బైక్ రామచంద్రాపురం గ్రామం నుండి దొంగిలించబడినదని తేలింది.తదుపరి విచారణలో, నిందితులు ఇంకా 10 టూ వీలర్లు తమ ఇంటి పక్కన ఉన్న ఎడ్జ్‌లో దాచి ఉంచినట్లు వెల్లడించడంతో, పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో పలు టూ వీలర్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.

## భార్య పిల్లలు అదృశ్యం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్మయి నగర్ కు చెందిన హరికుమార్ తన భార్య సుచరిత కూతురు జాహ్నవి , కుమారుడు భువన్ లు 29వ తేదీ నుండి కనబడుట లేదు అని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల మేరకు హరికుమార్ ఒక ప్రైవేటు సంస్థలో డిటిపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవాడని భార్య ఇద్దరు పిల్లలతో కలిపి చిన్మయి నగర్ లో నివాసం ఉండేవాడు అని భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి గత రెండు రోజుల కిందట గొడవపడ్డారని ఈ విషయంపై 29వ తేదీ నుండి భార్య పిల్లలు కనిపించకుండా వెళ్లారని హరికుమార్ వారి తమ్ముడు ఇద్దరు బంధువులు ఇళ్ళ దగ్గర తెలిసిన వారి దగ్గర వెతికిన వారి ఆచూకీ దొరకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## రాప్తాడు లో చురుగ్గా సాగుతున్న సి సి రోడ్డు నిర్మాణ పనులు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రూ. 46 లక్షలతో నూతనంగా సిసి రోడ్ నిర్మాణ పనులు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో చురుగ్గా నిర్మాణం జరుగుతున్నాయి. గురువారం మండల కన్వీనర్ పంపు కొండప్ప సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా ఒక్క సిసి రోడ్డు నిర్మించిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన సిసి రోడ్లు నిర్మించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు వ్యవహారం..

## ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు...

**ఆసుపత్రి వ్యవహారమంతా గబ్బు గబ్బు...**

**ప్రమాదం జరిగితే అంతే సంగతులు....**

**ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదు పర్యవేక్షించండి...**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు పట్టుకుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యంత కీలకమైన విభాగం అయిన గైనిక్ విభాగంలో వెనుక వైపున నిర్లక్ష్యపు వ్యవహారంతో ఏకంగా మూత్ర విసర్జన చేసిన నీరు ఇలా గోడలపై పారుతున్నాయి. ఇప్పటికే ఆయా విభాగాలకు సంబంధించి పైన ఉన్న పెచ్చులు ఊడి ఎప్పుడు మీద పడతాయో అనే భయభ్రాంతులకు గురై విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మరో భూకంపం కలిగించేటటువంటి వ్యవహార ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దర్శనమిస్తోంది. తుఫాను వచ్చినప్పుడు అత్యంత ధీటుగా ఎదుర్కొంటామని ప్రగల్బలు చెబుతున్న వైద్య అధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలా అత్యంత నిర్లక్ష్యంగా జరుగుతున్న తంతుపై కొంచెం దృష్టి పెట్టండి సారు అంటూ వేడుకుంటున్నారూ. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వెనుక భాగంలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్న నేపథ్యంలో వాటిపై దృష్టి పెట్టాలన్న ఇంగిత జ్ఞానాన్ని సంబంధిత అధికారులు పూర్తిగా మరిచిపోయారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారి పర్యవేక్షణ అనేదే మరిచిపోయి అది తన విధులలో కనీసం భాగం కూడా కాదనే విధంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటివరకు ఆయా విభాగాలను కనీసం పర్యవేక్షించిన దాఖలాలు కూడా లేవు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్న విధులకు విధానాలకు పూర్తిగా ఇష్టానుసారమైన వ్యవహారంతో సర్వనాశనం చేస్తున్న ఇలాంటి అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## డ్రైనేజీ మరమ్మత్తు పనులు చేపట్టిన అధికారులు..

"సూర్య"కు స్పందన..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పట్టణాన్ని శుభ్రంగా ఉంచడానికి అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు."రహదారిపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు"అనే కథనం గురువారం"సూర్య"పత్రికలో ప్రచురితం కాగా స్పందించిన మున్సిపల్ అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం సంబంధిత శాఖ ఇన్చార్జి అధికారి మోహన్ కుమార్ ప్రధాన రహదారిలోని మ్యాన్ హోల్ లను శుభ్రం చేయించడం ప్రారంభించారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, ఆ సమయంలో డ్రైనేజీ నీరు రహదారిపైకి రాకుండా చూడాలన్న ఆదేశాలతో అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టారు. మ్యాన్ హోల్ లలో ఎక్కడైనా చెత్తాచెదారం పేరుకుపోయి ఉంటే వాటిని తొలగించాలని సూచిస్తూ సిబ్బంది చేత మోహన్ కుమార్ పనులు చేయిస్తున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వెళ్లే మురికి నీరు ప్రధాన రహదారులతో పాటు వీధులలోకి రాకుండా చూడాలని పట్టణవాసులు అధికారులను కోరుతున్నారు.





**ప్రజా సమస్యల పరిష్కారమే...**

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**ఇంటింటికి మంత్రి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి పయ్యావుల**

**ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆర్థిక శాఖ మంత్రి కేశవ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి మంత్రి కార్యక్రమానికి ఆర్థిక మంత్రి కేశవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆయన విస్తృత పర్యటన చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ చూపాలని పలు శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. పట్టణంలోని బోయ వీధి, లాలూ స్వామి గుడి, పాత బజార్, కామన్నకట్ట, కొండప్ప బావి వీధి, మూగ బసవన్న కట్ట తదితర కాలనీలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ వద్ద ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించినందుకు పట్టణ ప్రజలు, కూటమి నాయకులు మంత్రి కేశవ్ ను గజమాలతో సత్కరించి స్వాగతం పలికి ధన్యవాదములు తెలిపారు. అంతకుముందు పురాతన మల్లేశ్వర దేవాలయంలో స్వామిని దర్శించుకున్న మంత్రి కేశవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గుంతకల్ రోడ్డు నుంచి కనేకల్ రోడ్డు వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల వలన చాలామంది తమ ఇల్లు కోల్పోతామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, రోడ్డు నిర్మాణంతో నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరా ఎలా ఉందని మంత్రి ప్రజలను అడిగి తెలుసుకోగా, మీ కృషి ఫలితంగా తాగునీటి సమస్య తీరిపోయిందని వారు తెలుపగా, మంచి నాయకున్ని ఎన్నుకుంటే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా డి ఆర్ డి ఏ పరిధిలో మన డబ్బులు – మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మంత్రి కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో రూ.240కోట్ల రుణ ప్రణాళిక తయారు చేసినట్లు, బ్యాంకు రుణాలు రూ.178కోట్లు, రూ.60కోట్ల శ్రీనిధి రుణాల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు విరివిగా రుణాలు అందజేసి వారి జీవన ఆదాయ అభివృద్ధిని పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు డిఆర్డిఏ పిడి శైలజ తెలుపగా, మన డబ్బులు – మన లెక్కలు కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆర్థిక మంత్రి కేశవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



**పాపంపేట భూవివాదానికి**

## శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దాం

**బాధితులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట భూ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దామని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ సామాన్య ప్రజల భూములను, ఇళ్లను మరొకరు కాజేస్తున్నారంటూ వస్తున్న అంశం మీద ఇటీవల పరిటాల శ్రీరామ్ స్పందించారు. మూడు రోజుల క్రితం ఈ అంశంపై మాట్లాడిన శ్రీరామ్.. బాధితులు, పాపంపేట పెద్దలతో సమావేశమవుతామని చెప్పారు. చెప్పిన ప్రకారం గురువారం తన క్యాంప్ కార్యాలయంలో బాధితులు, పాపంపేట పెద్దలతో పరిటాల సునీతతో కలసి సమావేశమయ్యారు. సమస్య పరిష్కారానికి ఏం చేయాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాత్కాలికంగా ఈ సమస్యకు పరిష్కారం చూపడం కాదని.. మొత్తం ఇక్కడ నివాసముంటున్న వారందరికీ శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని శ్రీరామ్ అన్నారు. భవిష్యత్ లో మరెవరూ ఇది మాది అని వచ్చేందుకు వీలు లేకుండా చేసేలా ముందుకెళ్దామన్నారు. సమావేశం తర్వాత బాధితులకు శ్రీరామ్ ఒక స్పష్టమైన భరోసా ఇచ్చారు. మీరు ఉంటున్న నివాస గృహాలతో పాటు మీరు కొన్న ఖాళీ స్థలాలు మీకే చెందేలా శాశ్వత పరిష్కారాన్ని చూపేలా ముందుకు వెళ్దాం అన్నారు. ఇది పాపంపేట వాసులకు ఇస్తున్న భరోసా అని శ్రీరామ్ తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై పాపంపేట వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రొబిహిషన్ మరియు ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలకు వేలం

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ లో మద్యం కేసులలో పట్టుబడిన 10మోటార్ సైకిల్ వాహనాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు వేలం పాట జరుగును. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఉదయం స్టేషన్ వద్దకు వచ్చి 1000రూపాయలు రుసుము చెల్లించి పాల్గొనాలని సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ తెలియజేశారు.

## నవజాత శిశువు మృతిపై విచారణ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డిటి ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి దేవి గురువారం విచారణ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవులదట్ల పరిధిలోని టీ వీరాపురం గ్రామానికి చెందిన తులసి (భార్య: లక్ష్మీకాంతరెడ్డి) కాన్పు కోసం కళ్యాణదుర్గం ఆర్డిటి ఆసుపత్రిలో చేరగా, కాన్పు సమయంలో శిశువు మృతి చెందినది. ఈ ఘటనపై బాలింత తరపువారు ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ బి.దేవి ఆవులదట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మహిళ ఆసుపత్రికి చేరే సమయానికే గర్భంలోనే శిశువు మృతి చెందినట్లు తెలిసిందని డాక్టర్ దేవి తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# 2 డీ ఎకో కష్టాలు

- రోగులు అవస్థలు పడుతున్న పట్టించుకోని ఉన్నతాధికారులు
- కనీస ప్రమాణాలు పాటించని సిబ్బంది

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 30:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు రోజు రోజు కు కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని 2 డి ఎకో విభాగంలో వారానికి మూడు రోజులు మాత్రమే వైద్య పరీక్షలను కొనసాగిస్తున్నారు. సోమవారం గురువారం శనివారం దినాలలో మాత్రమే వైద్య పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సమస్యలు వర్ణనాతీతంగా మారాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక ఇతర జిల్లాల పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది. ఉమ్మడి జిల్లాలో కేవలం ఒకే ఒక ఆసుపత్రి ఉండడంతో ఆయా జిల్లాలకు చెందిన రోగులు తాకిడి అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రతిరోజు వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలని పెద్ద ఎత్తున రోగులు కోరుతున్నారు. కేవలం మూడు రోజులు మాత్రమే నిర్వహిస్తున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో రోగులు వచ్చి తీవ్ర అవస్థలు పడుతున్నారని వారిని సకాలంలో వైద్య పరీక్షలను అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలోని ప్రధాన విభాగాలైన ఎక్సరే, అల్ట్రా సౌండ్, సిటీ స్కాన్, ఎం ఆర్ ఐ విభాగాల వద్ద రోగుల తాకిడి పెద్ద సంఖ్యలో ఉంటున్న నేపథ్యంలో అక్కడ కనీసం రోగులు తిరిగేందుకు కూడా అవకాశం లేని పరిస్థితి



నెలకొంది. ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన సెక్యూరిటీ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి రోగులు వచ్చి వెళ్లేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అదేవిధంగా 2 డీ ఎకో విభాగంలో కనీస వైద్య ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని మహిళల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అక్కడి రోగులు వాపోతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని యంత్రాంగం వారు వ్యవహరిస్తున్న తీరుతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



## వ్యాసరచన పోటీలలో
# తలమర్ల విద్యార్థిని ప్రతిభ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** నియోజకవర్గస్థాయి వ్యాసరచన , వకృత్వ క్విజ్ పోటీలను నిర్వహించగా వ్యాసరచనలో కొత్తచెరువు మండలం తలమర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని పదవ తరగతి నిషిత ఎంపికైనట్లు ఎంఈ ఓ 2 బొల్లె ప్రసాదు తెలిపారు. రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పుట్టపర్తి, కొత్తచెరువు ,బుక్కపట్నం, నల్లమాడ , అమడగూరు మండలాల విద్యార్థులు గతంలో మండల స్థాయిలో గతంలో ఎంపికైన వారికి రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయడానికి ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన పోటీలలో ఆ విద్యార్థిని ప్రతిభ కనబరిచినందున రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అసెంబ్లీకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ వన్ ఖాదర్ వలీ, ఎంఈఓ 2 బొల్లె ప్రసాద్, విశ్రాంత వెంకటరత్నం. న్యాయ నిర్ణీతముగా, ఎస్ ఆస్మా , సరస్వతి వ్యవహరించారు. పుట్టపర్తి కొత్తచెరువు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ అనంతపురం రూరల్ మండలం కార్యవర్గ సమావేశాన్ని స్థానిక ఉపాధ్యాయ భవన్ లో మండల అధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, సర్దార్ వలి, ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, మండలంలోని ఏపీ టిఎఫ్ కార్యకర్తలు, 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు గురించి చర్చించారు. తర్వాత మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఎస్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో మండల గౌరవాధ్యక్షులుగా జి రంగారెడ్డి, మండల అధ్యక్షులుగా కలిముల్లా, వైస్ ప్రెసిడెంట్లు గా ఆదినారాయణ స్వామి, కుళ్లాయప్ప, ప్రవీణ లను, ప్రధాన కార్యదర్శిగా ఓబన్న గారిని ఏకగ్రీవంగా అదేవిధంగా కార్యదర్శులుగా గోపాల్ నాయక్, గీతావాణి ,కుళ్లాయి బాబు, రామక్క ను ఆడిట్ కన్వీనర్లుగా నాయుడు శ్రీనివాసులు ఇంద్రాణి ని జిల్లా కౌన్సిలర్లుగా ఎస్ సూర్యనారాయణ, డి ఓబులేసు, మంజునాథ, ఎస్ షేక్షావలి, వన్నూరప్ప, బి మోహన్ రెడ్డి మరియు ఏ శారద దేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు
# వ్యతిరేకంగా వైసిపి ప్రజా ఉద్యమం..

**మడకశిర రూరల్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను ఇప్పటి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణన చేస్తున్నందు వల్ల సత్య సాయి జిల్లా మడకశిర మండలం బుల్లసముద్రం, పంచాయతీలో గురువారం రోజు వైసిపి,నాయకులు కార్యకర్తలు ప్రజా ఉద్యమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మడకశిర నియోజకవర్గం ఇన్చార్జ్, ఎస్,ఎల్,ఈరలక్కప్ప,మరియు మడకశిర నియోజకవర్గ అబ్జర్వర్,రఘునాథ్ రెడ్డి, పాల్గొన్నారు.అనంతరం ఈరలక్కప్ప, మాట్లాడుతూ..మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు వైద్య విద్య తమకు ఒక కలగానే మిగిలిపోయి వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని అంతేకాకుండా బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పజెప్పి వ్యాపారంగా మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ,అధ్యక్షులు,రంగే గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఆనందంగారెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు,నరసింహమూర్తి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి,మరియు వైఎస్ఆర్సిపి సీనియర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** పట్టణంలోని టైలర్స్ కాలనీ21వ వార్డులో యు.పి.హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం టీ.బీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వార్డ్ కౌన్సిలర్ టీ. హుస్సేన్ బాషా హాజరయ్యారు. ముక్తభారత్ అభిమన్య కార్యక్రమంలో భాగంగా 20 మంది టీ.బీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం వైద్యులతో కలిసి ఆయన అందజేశారు. అనంతరం 21వ వార్డు కౌన్సిలర్ టి.హుస్సేన్ భాష సహకారంతో టీ.బీ సూపర్వైజర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిక్షణ యోజన పథకం ద్వారా 20 మంది పేషెంట్లకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ.. ప్రతిరోజు మందులు వాడుతూ తగినంత పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో టీబీ నయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ అశ్విని, డి.పి.ఎస్ మహేశ్వర్ రెడ్డి, సౌందర్య, బాల ఓబుల్, పుల్లయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ లో శక్తి యాప్ పై అవగాహన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం అశోక్ నగర్ శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో అర్బన్ సబ్ డివిజన్ పోలీసులు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆపద సమయాల్లో ఎలా పోలీస్ సహకారం పొందాలి, వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఉపయోగించడం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజెస్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుభద్ర, రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ కుసుమ పుల్లారెడ్డి, తాడిమర్రి రామకృష్ణారెడ్డి, పుట్లూరు కేశవరెడ్డి, ఎర్రగుంట రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య

## - మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు స్పందించిన హరీష్ బాబు
## - ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ కాలనీ వాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యపై చివరికి పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ధర్మవరం పర్యటనలో భాగంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి కాలనీ వాసులు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. మురుగునీరు నిల్వలు, కాలువలు సరిగా డ్రెయిన్ అవ్వకపోవడం వలన తలెత్తుతున్న దుర్వాసన, దోమల సమస్యలు, రహదారులపై నీరు నిల్వలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు మంత్రి కి తెలియజేశారు. ఈ అంశంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు గురువారం దుర్గా నగర్ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి డ్రైనేజ్ పరిస్థితులను సమీక్షించారు. పరిశీలనలో ఆర్టీసీ బస్టాండ్ లోపల ఉన్న కాలువ మూసుకుపోవడం వలన నీరు బయటకు పారకపోవడం ప్రధాన కారణమని గుర్తించారు. తదనంతరం ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్



సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ సాయి ప్రకాష్ మరియు సంబంధిత మునిసిపల్ అధికారులను సంప్రదించి, బస్టాండ్ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి, కాలువను సక్రమంగా బయటి డ్రైనేజీ లైన్‌కు కనెక్ట్ చేయడం ద్వారా నీటి పారుదల సవ్యంగా జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, “ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణ అభివృద్ధి దిశగా ప్రతి సమస్యకూ త్వరితగతిన స్పందించి పరిష్కారం చూపుతాం” అన్నారు.



## కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలతో కుంకుమార్చన గావించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.




## భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు తగదు

- ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి.
- డిమాండ్ చేసిన విశ్వహిందూపరిషత్ సభ్యులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు బహిరంగ సమావేశంలో భగవద్గీతను హేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే సమస్త హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని వీహెచ్పీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీహెచ్పీ జిల్లా గౌరవాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ , తాలూకా అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ మాట్లాడారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉద్దేశ్య పూర్వకంగా మడకశిర ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. హిందూ సనాతన ధర్మం, హిందూ గ్రంధాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే విశ్వహిందూ పరిషత్ సహించబోదని స్పష్టం చేశారు. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీతపై గౌరవం లేని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు టీటీడీ సభ్యుడిగా అనర్హుడని , ఆయన టీటీడీ సభ్యత్వం తో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, లేని పక్షంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమస్త హిందువులతో కలిసి ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం భజరంగ్ దళ్ సంయోజక్ వగ్గా ఆంజనేయులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పూజారికి ఆర్థిక సాయం



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక దేవాలయాల్లో పూజారి గా పనిచేస్తున్న మణి భూషణ్ స్వామి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1988%-%93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు స్పందించి మణి భూషణ్ స్వామికి ఆర్థిక సహాయం అందించారు. గురు వారం పూర్వ విద్యార్థులు స్వయంగా స్వామిని కలిసి రూ.11వేలు సహాయం అందజేశారు.అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న నాకు తమ సహాయ హస్తం అందించిన పూర్వ విద్యార్థులకు మణి భూషణ్ తో పాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజనారాయణ, నరేష్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పౌర హక్కులు మన అందరివి..

# అవగాహనతోనే సమాన సమాజం

- ◆ తాటిచర్లలో అధికారుల, ప్రజాప్రతినిధుల సందేశం!!
- ◆ పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ!!
- ◆ రూరల్ ఎస్సై రాంబాబు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ఎవరైనా కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, భూ కబ్జాలు చేయడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. చట్టం అందరికీ ఒకటే. సమాన హక్కులు, సమాన బాధ్యతలు ప్రతి పౌరుడికి ఉన్నాయని గుర్తుంచుకోండి"
రూరల్ ఎస్సై రాంబాబు!!

"హక్కు, మన హృదయ మౌనం"
హక్కు అనే పదం పవిత్రం,
మనిషిని మనిషిగా నిలిపే శక్తి.
కులం మతం అని విడదీయొద్దు,
అన్నదమ్ముల్లా కలిసే గతి.
న్యాయం చెబితే మనసు తేలుతుంది,!!
అవగాహన కలిస్తే లోకం వెలుగుతుంది.!!
పౌర హక్కుల దీపం వెలిగించు మనసా,!!
అజ్ఞానం అనే చీకటిని పారద్రోలుదాం సఖా!!

అనంతపురం రూరల్ తాటిచర్లలో గురువారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఆర్.డి.టి పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగింది. తహసిల్దార్ మోహన్, ప్రభుత్వ డి.వి.యం.సి సభ్యులు యం.యం.డి.ఇమామ్, రూరల్ ఎస్.ఐ. రాంబాబు, హాస్టల్ వార్డెన్, గ్రామ రెవెన్యూ అధికారి మంజు, స్థానిక నాయకులు శంకర్, బాలు తదితరులు పాల్గొన్నారు.



**తహసిల్దార్ మోహన్ మాట్లాడుతూ..**

"పౌర హక్కుల దినోత్సవం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది. ప్రతి గ్రామస్థుడు తన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలి. కులమత భేదాలను పక్కనపెట్టి అందరూ కలిసిమెలిసి జీవిస్తేనే నిజమైన ప్రజాస్వామ్యం సాకారం అవుతుంది" అన్నారు. ప్రభుత్వ డీవీఎంసీ సభ్యులు యం.యం.డి.ఇమామ్ ప్రజలకు పౌర హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు.

**రూరల్ ఎస్.ఐ. రాంబాబు మాట్లాడుతూ..**

ఎవరైనా కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, భూ కబ్జాలు చేయడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. చట్టం అందరికీ ఒకటే. సమాన హక్కులు, సమాన బాధ్యతలు ప్రతి పౌరుడికి ఉన్నాయని గుర్తుంచుకోండి"అని హెచ్చరించారు

ఈ సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చారు. నీటి ట్యాంక్ లోపం, శ్మశాన వాటికకు దారి లేకపోవడం, పారిశుద్ధ సమస్యలు వంటి అంశాలపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులకు పౌర హక్కులపై కరపత్రాలు పంపిణీ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి "సమానత్వం ,సౌభ్రాతృత్వం న్యాయం" అనే నినాదాలతో పౌర హక్కుల విలువను ప్రతిజ్ఞ చేశారు.

## బలిజ కాపునాడు మహా సంఘం స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**కాపు, బలిజ నాయకులు**

**మడకశిర మేజర్ న్యూస్:** బలిజ కాపునాడు సంఘాల స్వర్ణోత్సవ సమావేశ కార్యక్రమం సెప్టెంబర్ 2 ఆదివారం అనంతపురం పట్టణంలోని చలమారెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహిస్తామని రాయల్ కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాపా ధనంజయ, రాయలసీమ జోన్ అధ్యక్షులు పూల పాండురంగ, కాపునాడు అధ్యక్షులు నాగభూషణ్, రాయల్ పార్లమెంట్ యూత్ అధ్యక్షులు తేజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద గురువారం వారు మండలం లోని బలిజ, కాపు కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవంబర్ 2 ఆదివారం రోజున అనంతపురం పట్టణంలోని బళ్ళారి రహదారిలో ఉన్న విద్యుత్ కార్యాలయం నుండి ద్వారక ఫంక్షన్ హాల్ వరకు యూత్ బైక్ ర్యాలీ నిర్వహించి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం చలమారెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద రాయలసీమ బలిజ కాపునాడు సంఘం ఆధ్వర్యంలో బలిజ కాపు కులస్తులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు బలిజ కాపు మహానాడు సంఘం స్వర్ణోత్సవ కార్యక్రమానికి బలిజ కాపు కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మడకశిర బలిజ, కాపు సంఘం నాయకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బలిజ కాపు మహానాడు సంఘం గౌరవ అధ్యక్షులు



రంగనాయకులు, కాపునాడు ఉపాధ్యక్షులు మేకల నాగరాజు, కాపునాడు లీగల్ సెల్ అధ్యక్షులు బండారు వీరన్న, కాపునాడు సెక్రటరీ బుట్న మల్లికార్జున, మడకశిర బలిజ కాపు నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ముందస్తు చొరవతో తగ్గిన మొంథా తుపాన్ నష్ట ప్రభావం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కోటి అంత ప్రభుత్వం ముందస్తు చొరవతో మొంథా తుఫాన్ నష్ట ప్రభావం తగ్గిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాధవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందస్తు చొరవ తో ఎన్డీఏ కూటమి నాయకులందరూ కూడా తుఫాను ప్రాంతాలలో కూటమి ఆధ్వర్యంలో కలిసికట్టుగా నాయకులు బాధితులకు అండగా పనిచేస్తున్నారన్నారు. అనకాపల్లి, రాజమండ్రి, నర్సాపురం, మచిలీపట్నం ప్రాంతాల్లో భారీ వర్షాలతో పెద్ద ఎత్తున పంటలు నష్టం జరిగిందని, పంట నష్టం అంచనాకు ప్రభుత్వం కమిటీలు వేసిందని.. రైతులకు నష్టపోకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. తుపాను ప్రభావంతో నష్టపోకుండా విష జ్వరాలతో బాధపడుతున్న ప్రాంతాలలో వైద్య సిబ్బంది.. ప్రజలకు వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాన్ బాధితులకు కనీస అవసరాలకు రూ.3,500.. ప్రకటించాలని బాధితులకు ఎంతో అండగా ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంను రాష్ట్రంలో పూర్తిగా అమలు అయ్యేలా చూసుకుంటామని ,ద్వారా నష్టపోయిన పడవులకు ఇన్సూరెన్స్,కనీస వేతనం ఇలా అనేక వెసులుబాటు ఈ




పథకం ద్వారా ఉన్నాయని వారు తెలిపారు. ప్రజలు కష్ట సమయంలో ఉన్నప్పుడు ప్రభుత్వంతో కలిసి పని చేయాల్సిన వైసిపి నాయకులు.. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని, చేతనైతే వైయస్సార్ నాయకులు తుఫాను ద్వారా నష్టపోయినటువంటి ప్రజలకు సహాయం చేయాలని వారు కోరారు. అనంతరం మాధవ్ సమక్షంలో నగరంలో భాస్కర్ రెడ్డి , విష్ణు కుమార్ రెడ్డి, మిత్రబృందం 100 మంది యువత బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి , అంకాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక రెడ్డి, శ్రీదేవి ఆంజనేయులు, రత్నమయ్య, లలిత్ కుమార్, కొలిమి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని
# మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీపీ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం అనంతపురం జిల్లా కేంద్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం శాఖ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, దేవి రెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి స్మారక సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వ హించిన తెలుగు ప్రాంతాలలో ఆర్ ఎస్ ఎస్, రాయలసీమ రాజకీయ రుషి అనే పుస్తకావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన పివిఎన్ మాధవ్ ను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి కూటమి పాలనలో మండల వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి, మండలంలో ఆర్ఎస్ఎస్, బిజెపిలు చేపడుతున్న కార్యక్రమాలు గురించి వివరించారు. మండల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ హామీ ఇచ్చారు.



## పౌర హక్కులు, విధుల పై
# ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

సివి శ్యామారావు




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి పౌరుడు, ప్రత్యేకించి వెనుకబడిన వర్గాల వారు తమ భద్రత, రక్షణ, అభివృద్ధి కోసం రాజ్యాంగబద్ధంగా తమకు లభించిన పౌర హక్కులు, సమా జం పట్ల పాటించా ల్సిన బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామా రావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని రామ స్వామి తండాలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామా రావు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఇతరుల హక్కులు, విధులకు ఆటంకం కల్పించక, ప్రశాంత జీవనం సాగేలా నడుచుకోవా లన్నారు. ఇతరుల నుండి తమ హక్కులు, విధులకు, ఆస్తి ప్రాణనష్టాలకు విఘాతం కలిగేలా ప్రవర్తించిన అట్టి వారిపై చట్టపరంగా ఫిర్యాదు చేయాల న్నారు, బాల్య వివాహాలు, గృహహింస, సైబర్ క్రైములపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని శెట్టి పల్లి పంచాయతీ కమ్మయ్యగారి పల్లి గ్రామానికి పద్మ భూషణ్ అవార్డు గ్రహీత ,హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో రోడ్డుకు నిధులు కేటాయిం చడం జరిగింది. గురువారం భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయగా, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీనివా సులు ,కోఆర్డినేటర్ రంగారెడ్డి, నాగరాజు యాదవ్, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, సాగునీటి సంఘం అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్రనాయక్, సీనియర్ నాయకులు ఆంజనప్ప, గౌరీశంకర్, తిప్పారెడ్డి, సందీశప్ప, తెలుగు యువత సభ్యులు చంద్రమో హన్, కృష్ణ మూర్తి, నాగరాజు, శెట్టిపల్లి పంచాయతీ నాయ కులు మల్లి రెడ్డి, ప్రవీణ్, నాగిరెడ్డి, విజయ్ లక్ష్మీనా రాయణ రెడ్డి , నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.



## ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా.. నిరంకుశత్వంతో
# ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే ఉద్యమాలు

- ❖ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అలా పుట్టిన ఉద్య మమే కోటి సంతకాల సేకరణ
- ❖ వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీక రణను నిరసిస్తూ.. వైఎస్ఆర్సిపి ఆధ్వ ర్యంలో పెనుకొండ నియోజకవర్గం లోని సోమందేపల్లి మండలం లోని కొత్తపల్లి క్రాస్ లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వ హించగా.. శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమం కూటమి ప్రభుత్వ పాతరకు కారణం కాబోతోందని ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమ భాగంగా సోమందపల్లి మండల కేంద్రంలో వైద్య విద్యను కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు దూరం చేయబోతోందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏనాడూ కూడా సొంత బలంతో గెలవలేక పోయాడని, దత్తపుత్రుడు ఆర్భాటాన్ని ప్రజలు నమ్మబట్టే గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఇప్పుడు ప్రజలు నిజం తెలుసుకొని జగన్మో హన్ రెడ్డి నిజాయితీని విశ్వసనీయతను నమ్ముతున్నామని అంటున్నారన్నారు. 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోం దని జగన్ 2.0 కి రథసారథులు కార్య కర్తలే అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడివి చెత్త ఆలోచనలు అని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవే టీకరణ ప్రక్రియను వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. స్వార్థం కోసం ఇలాంటి కుట్రకు తెరతీయడం సబబు కాదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటు పరంపై రాష్ట్ర ప్రజలు మండిపడుతున్నా కూటమి పాలకులల్లో ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సదాలోచనతో రాష్ట్రంలో 17 మెడిక ల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమ య్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, ప్రచారంలో మాత్రం ఆహా..ఓహో.. అని డప్పు కొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం చంద్రబాబుకు ఎన్నటికీ చేతకాద న్నారు. మూడేళ్ల గడిస్తే రెడ్ బుక్ రాజ్యాంగం తుడిచి పెట్టుకు పోతోంద న్నారు. కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శించుకున్న దేవాదాయ డిప్యూటీ కమీషనర్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రం న్ని దేవదాయ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ చంద్రమోహన్, ఈవో రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేద వేదమంత్రోచరణ ల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకులు వేదమంత్రోచరణతో కమీషనర్ ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్తీకమాసం భక్తుల సౌక్యారాలపై అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న పైప్ లైన్ ఏర్పాటు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమడ మేజర్ పంచాయతీలోని ప్రతి గ్రామానికి, ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో సర్పంచ్ భారతి భాయి శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని అప్పయ్య గారి పల్లి గ్రామానికి నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని ఇంటింటికి కొళాయి పనులు కూడా ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సర్పంచ్ వివరించారు.



# ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సోమందేపల్లి ,మేజర్ న్యూస్ :** అన్ని రంగాల్లో ఆర్య వైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంఘం, ఏపీ ఆర్య వైశ్య మహాసభ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి, వాసవీ ఫౌండేషన్, ఐవీఎఫ్ ప్రతినిధులు ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలోని వైశ్యులను ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క జనపశెట్టి అనే పేర్లతో సంభోదిస్తు న్నారని, వారందరినీ ఆర్యవైశ్యులుగా ప్రభుత్వం గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నార న్నారు. ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా ప్రాధాన్య మిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. 2018-19లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాదిరిగా ఆర్యవైశ్యులకు ఆర్థిక భరోసా కల్పించడానికి సహకార క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. త్వరలోనే ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా



చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐ దేళ్ల జగన్ పాలనలో ఆర్యవై శ్యులకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఆర్థిక రంగంలో, వ్యాపారాల నిర్వహణలో ఆర్య వైశ్యులు కీలకమని, తమ వ్యాపారాల నిర్వహణతో ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఎంఎస్ ఎంఈల ద్వారా ఇంటికో వ్యాపార వేత్తను తయారు చేసేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధంచేశారన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు లో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేయబోతున్నామన్నారు. అమ్మవారి పేరుతో వాసవీ పెనుగొండగా నామకరణం అమరావతి లో పొట్టి శ్రీరాముల స్మారక స్మృతివనం ఏర్పాటుకు 6.8 ఎకరాల కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ఆర్యవైశ్యుల కుల దైవం కన్యకాప రమేశ్వరి అమ్మవారికి ఆత్మార్పణ దినోత్సవం రోజున ప్రభుత్వం తరఫున అధికారికంగా పట్టు వస్త్రాల సమర్పించారన్నారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారు జన్మించిన పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి వాసవీ పెనుగొండ గ్రామంగా త్వరలో పేరు మార్పును న్నామని, ఈ మేరకు త్వరలో జీవో రానుందని తెలిపారు. దామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు పదవుల కేటాయిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందజేయబోతున్నామన్నారు.



## రూ. 10వేలు ఆర్థిక సాయం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలో శెట్టిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త తలారి రంగప్ప కుటుంబ సభ్యులకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గురువారం మండల కో ఆర్డినేటర్ రంగారెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిం చారు. పార్టీ అన్ని విధాలా ఆదుకొంటుం దని, ఎమ్మెల్యే బాలకృష్ణ సూచనల మేరకు సహాయ సహకారాలు అంది స్తామని ఈ సంద ర్భంగా టీడీపీ నాయ కులు కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఆంజనప్ప, మాజి ఎంపీటీసీ లు ప్రవీణ్, హనుమంత రెడ్డి, డీలర్ మల్లి రెడ్డి పంచాయతీ కన్వీనర్ విజయ్,నాయకులు శ్రీరామిరెడ్డి ఆక్కు లప్ప, బోయ శ్రీని వాసులు, రవి, వెంకటేశ్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్ జరిగిన ఎస్ జి ఎఫ్ డివిజనల్ పోటీలో రెండు రోజులుగా జరుగు తున్నాయి. యోగా పోటీలో అండర్- 17 నుంచి పి మాధవి , అండర్ -14 ఇన్ హరిత డివిజనల్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. గురువారం జరిగిన జడ్పీ హెచ్ఎస్ బాలికల హైస్కూల్ నందు జరిగిన ఎస్ జి ఎఫ్ డివిజనల్ పోటీలలో అండర్ -17 కబడ్డీ పోటీలలో బాలికల జట్టు ఎన్ పీ కుంట మొదటి స్థానంలో నిలిచింది. ఎన్ పి కుంట జట్టు కేజీబీవీ విద్యార్థులు పి మహే శ్వరి,ఎస్ మమత జిల్లా స్థాయి కి ఎంపిక కావడంపై కేజీబీవీ ప్రిన్సిపాల్ రిహానా, పీఈటి జి అశ్విని లు అభినందనలు తెలిపారు.



## దళితుల ఆత్మ గౌరవ మహాసభ జయప్రదం చేయండి

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ సర్కిల్ లో గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా దళితుల మాదిగ రిజర్వేషన్ పోరాడు సమితి మండల్ నాయకులు మాట్లా డుతూ జస్టిస్ బిఆర్ గవాయ్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడిని ఖండిస్తూ శనివారం హైదరాబాద్ నగరంలోనే నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రుద్రపోగు సురేష్ మాదిగ , శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, అమడగూరు మండ లంలోని 10 గ్రామ పంచాయతీల 22 గ్రామాల మాదిగ పల్లెలో దళితవాడ లు మండలంలోని శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ సర్కిల్ ఆవరణంలోనే హలో దళితుడా చలో హైదరాబాద్ నవంబరు ఒకటిన దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతం చేయా లని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనమల గంగమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు పేట సురేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప, మండల గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, సీనియర్ నాయకులు గంగాధర, గ్రామ అధ్యక్షులు ఆదినారాయణ, నవీన్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో..

# సౌదీ నుంచి అనంతపురం చేరుకున్న నిజాం

- నిజాంకు స్వాగతం పలికిన టిడిపి నాయకులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నిజాం కుటుంబ సభ్యులు
- ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన నిజాం
- యజమాని చేతిలో చిక్కుకున్న నిజాంను సొంత ఖర్చులతో అనంతపురం రప్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పిన మాట ప్రకారం అనంతపురానికి తీసుకొచ్చారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం పై సౌదీలో ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీ లో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదనను వెల్లడించారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో మాట్లాడారు. గురువారం సాయంత్రం నిజాం సౌదీ నుంచి అనంతపురం చేరుకున్నారు. ఆజాద్ నగర్ కు చేరుకోగానే నిజాం కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది నిజాం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అక్కడ ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని మీ కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. నిజాం అనంతపురం తీసుకురావడమే కాకుండా ఆయన కుమారుడికి ఆయన వైద్య ఖర్చులను కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎమ్మెల్యే అందిస్తారన్నారు. అలాగే సొంత ఇల్లు కూడా మంజూరు చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా నిజాం మాట్లాడుతూ.. నా పరిస్థితిని వీడియో ద్వారా తెలియజేసినప్పుడు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంటనే స్పందించారన్నారు. ఆయన సొంత ఖర్చులతోనే ఇప్పుడు సౌదీ నుంచి వచ్చేలా చూసారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఎప్పటికీ మరవలేమని ఉద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి యువ నాయకుడు సుందర్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ త్రోబాల్ పోటీల్లో రంజిత్ కుమార్ సత్తా చాటడం జిల్లాకే గర్వకారణం

అఖిల గాండ్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థికి ఘనంగా సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గుజరాత్ లో నిర్వహించిన 33 వ జూనియర్ బాలుర , బాలికల జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో సత్తా చాటిన ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి రంజిత్ కుమార్ ను అఖిల గాండ్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం సెక్రటరీ పసుల వెంకట రాముడు, ట్రెజరర్ గవ్వల లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ నరసయ్య, జిల్లా యువజన కన్వీనర్ పసుల శ్రీనివాసులు, సహకార కార్యదర్శి పార్నపల్లి రామాంజనేయులు, విద్యా కమిటీ నెంబర్ పూర్ణపల్లి రవి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టపర్తి గంగాధర్ పార్నపల్లి సంజీవ్ కుమార్ , ముత్యాల ఆదినారాయణ మాట్లాడుతూ గాండ్ల కులానికి చెందిన అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీ.. బిఎన్ఆర్ కాలనీ నివాసి రామ్మోహన్, లలిత కుమారుడు రంజిత్ కుమార్, తోటి విద్యార్థులు మూడవ, నాలుగవ నాల్గవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైవసం చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. త్రో బాల్ కోచ్ రాజు ఎంతో ప్రోత్సాహం, పాఠశాల చైర్మన్ అరుణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఇంతటి ప్రతిభా కనబరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గోశాల నిర్వహణకు రూ. 10 వేలు విరాళం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రూరల్ పరిధిలోని కడప రోడ్డు లో ఉన్నశ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయంలో, విజయమనిసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాల నిర్వహణ ఖర్చులకు నిమిత్తం కోసం రూ.10వేలు అందజేశారు. జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షులు రాధాకృష్ణ కుమారుడు విష్ణు రంజన్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం విజయమని సేవా ఫౌండేషన్ సభ్యులు గోశాల నందు గోవులకు ఆహారాన్ని తినిపించారు. ఈ కార్యక్రమంలో విజయమని సేవా ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం అంశంపై వ్యాసరచన పోటీలు

- మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచిన ఎస్.నాగ మల్లికార్జున
- అమరావతి ' మాక్ అసెంబ్లీ' లో పాల్గొన్న విద్యార్థి

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టైలర్స్ కాలనీ శ్రీ ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో "భారత రాజ్యాంగం" అనే అంశంపై గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తాడిపత్రి నియోజకవర్గం స్థాయిలో 4 మండలాల నుండి 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో తాడిపత్రి మండల కి చెందిన ఎస్.నాగ మల్లికార్జున 9వ తరగతి విద్యార్థి ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినట్లు మండల విద్యాధికారి నాగరాజు తెలిపారు . ఈ మేరకు నవంబర్ 26వ తేదీ అమరావతిలో జరగబోయే "మాక్ అసెంబ్లీ" కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం ప్రజాప్రతినిధిగా విద్యార్థి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థి ఎస్. నాగ మల్లికార్జున కు అభినందనలు తెలియజేశారు.



## బిఎల్ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ

**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఓటరు నమోదుకు బి ఎన్ ఓ లో ఇంటింటికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలని తాసిల్దార్ విజయ కుమారి బి ఎల్ ఓ లకు సూచించారు . గురువారం తాసిల్దార్ విజయకుమారి బి ఎల్ ఓ లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదులో ఎలాంటి అవకాశాలు జరగకుండా పకడ్బందీగా మార్పులు చేర్పులు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.





## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై సమీక్షా సమావేశం నిర్వహించిన కమిషనర్ బాలస్వామి

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కమిషనర్ బాలస్వామి ఈరోజు సాయంత్రం నాలుగు గంటల కు నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై కౌన్సిల్ హాల్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం పదమూడు బృందాలు ఏర్పాటుచేసి ప్రతి బృందానికి ఒక స్పెషల్ ఆఫీసర్ మరియు ఐదుగురు శానిటేషన్ సెక్రటరీలు సభ్యులుగా ఏర్పాటు చేసి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మేటువంటి హోల్ సెల్ వ్యాపార సముదాయాల పైన ఆకస్మిక తనిఖీలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో పట్టుబడినటువంటి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లను అనంతపురం నగరపాలక సంస్థ యందు భద్రపరచాలని మరియు అట్టి వ్యాపారస్తులపైన ఇరవైవేల రూపాయలను జరిమానా విధించాలని సదరు స్పెషల్ ఆఫీసర్లకు కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా రేపటి నుంచి ప్రతి శానిటేషన్ సెక్రెటరీ వారి సచివాలయ పరిధిలో ఇదేవిధంగా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మేటటువంటి వ్యాపార సముదాయాల పైన రైడ్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ సెక్రటరీస్ అందరూ నిర్ణీత సమయంలోపల విధులకు హాజరు కావాలని మరియు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు అందరూ కూడా హాజరు నమోదను పర్యవేక్షించాలని ఆదేశాలు ఇచ్చారు. అందరూ కలిసి నగరంలోని ప్రజలకు మెరుగైన శానిటేషన్ సేవలు అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా విధులు పట్ల అలసత్వం వహించిన శాఖపరమైన చర్యలు తీసుకొన బడతాయని కమిషనర్ హెచ్చరించడమైనది. సమీక్షా సమావేశం ముగిసిన తర్వాత ఈ పదమూడు బృందాలు గా సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి నగరంలోని ప్రధాన వ్యాపార సముదాయాలైన కమలానగర్, టవర్ క్లాక్ మరియు పాతూరు తదితర ప్రాంతాలలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే వ్యాపార సముదాయాలు పైన ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది.

## ఎన్టీఆర్ భవన్ లో అంగరంగ వైభవంగా అవినాష్ పుట్టినరోజు వేడుకలు







**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు, మామకు చేదోడు వాదోడుగా ఉంటూ ఇటు పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ నాయకుడు, పట్టాభి రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం సాయంత్రం టీడీపీ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, రూరల్ కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, పట్టణ కన్వీనర్ సర్మాస్ వలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుబ కులస్తుల ఆధ్వర్యంలో భక్త కనకదాస్ జయంతి ఉత్సవానికి అభిప్రాయ సేకరణ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలో శ్రీ భక్త కనకదాస్ కళ్యాణ మండపంలో జరుగబోయే కనకదాస్ జయంతి ఉత్సవం నిర్వహణ పట్ల కురుబ కుల సామాజిక సోదరులతో అభిప్రాయాలను సేకరించుట కోసం సిపిఐ నియోజక వర్గ నాయకులు గోపాల్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో దాదాపు 35 వేల పైచిలుకు ఓటర్లు కలిగిన కురుబ సామాజిక కులంలో సుమారుగా 100 పైగా ప్రజా ప్రతినిధులు ఉన్నారని, ఐతే ప్రోటోకాల్ మేరకు శిలాఫలకంలో పేర్లు లేనప్పుడు ఇక కురుబ సోదరులుగా కనకదాస్ జయంతిని ఎందుకు జరుపుకోవాలని పలువురు తమ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రాజకీయాలకతీతంగా కురుబ కుల సోదరులు కనక దాసు జయంతిని జరుపుకోవాలన్న అభిప్రాయం ఉన్నప్పుడు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని కులం మధ్య చిచ్చులు పెట్టవద్దని కుల సంఘ నాయకులకు పలువురు సూచించారు. అందరి అభిప్రాయం మేరకు కనక జయంతి వేడుకలు జరపని యెడల, పట్టణంలోని టీ సర్కిల్ నందు కనకదాసు చిత్ర పటాన్ని ఉంచి వేడుకలు జరుపుకుంటామని మరికొందరు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సమావేశంలో దురదకుంట దొణస్వామి, డీ కే రామాంజినేయులు, జితేంద్ర గౌడ్, ఐపార్లపల్లి వెంకటేసులు, రాళ్ళ అనంతపురం భీమేష్, తూమకుంట గంగాధర్, పాతలింగ తదితర కుల సోదరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీపై వ్యాసరచన పోటీల్లో కాలువపల్లి విద్యార్థినికి ప్రథమ స్థానం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రజా ప్రతినిధుల సభ, అసెంబ్లీ నిర్వహణ, విధివిధానాలు, సభ్యుల పాత్ర, మంత్రుల అధికారాలు, ముఖ్యమంత్రి ఎన్నిక మొదలగు ఎన్నో కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయడానికి గత వారం రోజులుగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాలువ పల్లి విద్యార్థిని లహరి (పదవ తరగతి) ఉరవకొండ నియోజకవర్గం స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. గుత్తి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి మరియు బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ విద్యార్థిని లహరిని అభినందించడం జరిగింది. అలాగే విద్యార్థినిని వ్యాసరచన పోటీలకు ప్రిపేర్ చేయించిన ప్రధానోపాధ్యాయురాలు ఎం ఉషారాణి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణానాయక్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని కూడా విద్యార్థినిని అభినందించడం జరిగినది.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన విద్యాశాఖ అధికారులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యా శాఖ ఆధ్వర్యంలో 24, 25 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా గోరంట్ల మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, న్యూ మాంటిసోరి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పరిశీలనకు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ నుండి అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ లాజర్ డివైఈఓ జాన్ రెడ్డప్ప గోరంట్ల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర ప్రసాద్ తో జిల్లా అధికారులు మాట్లాడుతూ గదిలో సరైన వెలుతురు ఫ్యాన్లు లైట్లు టాయిలెట్స్ విద్యార్థులకు అన్ని సక్రమంగా ఉండేటట్లుగా చూడాలని సూచించారు. అనంతరం అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలన చేసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ లాజర్ డివైఈవో జాన్ రెడ్డప్ప, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్ తో పాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసం కోసమే డైరీలు పంపిణీ

### కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా డైరీలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యార్థుల వికాసం కోసం మంత్రి సవితమ్మ సహకారంతో డైరీలు పంపిణీ చేపట్టామని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తండ్రి కీర్తిశేషులు రామచంద్రారెడ్డి పేరిట నెలకొల్పిన ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన డైరీలను మండల పరిధిలోని వానువోలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 9, 10 తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే ఆ విద్యార్థుల భవిష్యత్తు బంగారం బాట అవుతుందని భావించిన మంత్రి సొంత ఖర్చులతో విలువైన సమాచారం ఉన్న డైరీలను పెనుగొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గల అన్ని ప్రభుత్వ హైస్కూల్ మరియు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, పసుపులేటి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ జిలాన్, వాల్మీకి హరి, డీలర్ రాఘవ నాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి, సత్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ మినహాయింపు ఇవ్వాలి

### ఎస్టీయు రాష్ట్రనేత కృష్ణమూర్తి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం లిస్ట్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయించాలని, అందుకోసం ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయాలని, ప్రస్తుతం నిర్వహిస్తున్న టెట్ నోటిఫికేషన్ రద్దు చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అనుకూలంగా రీ నోటిఫికేషన్ వేయాలని కోరారు. బదిలీ పొంది నేటి వరకు రిలీవర్ లేక రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, పిఆర్సి కమిషన్ వేసి 30% ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు హనుమంతప్ప రాధాకృష్ణ, మహేష్, రామాంజనేయులు దామోదర్, లింగరాజు పెన్నోబలేష్లు పాల్గొన్నారు.

## ముగిసిన డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ముగిశాయి. గురువారం అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు గుంతకల్లు డివిజనల్ షటిల్ బ్యాడ్మింటన్, యోగ, ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, ఎంఈఓ లు హెచ్ ఈశ్వరప్ప, రమాదేవి, వజ్రకరూరు ఎంఈఓ ఎర్రి స్వామి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షాషావలి, డివిజనల్ స్థాయి కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గుత్తి, గుంతకల్లు, వజ్రకరూర్, విడపనకల్, ఉరవకొండ మండలాలకు చెందిన క్రీడాకారులు మూడు క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంఈఓ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో ట్రోఫీలు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, అష్ఫాక్, మారుతి ప్రసాద్, రాఘవేంద్ర, ప్రభాకర్, నాగరాజు, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతకు సన్మానం



కుందుర్పి, మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి ఆధ్వర్యంలో గురువారం ఎస్టియు రాష్ట్ర నేత కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా కుందుర్పికి చెందిన కృష్ణమూర్తి ఎన్నికైన విషయం తెలిసింది. అనేక ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుగ్గా పని చేసిన కృష్ణమూర్తి గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయికి నేతగా ఎదగడంతో సీపీఐ నాయకులు పూలమాల, దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు హరిదాసులు, వై గోపాల్, శివలింగప్ప మంజునాథ్, హనుమంతు, కదరంపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## అభిజ్ఞ సాధించిన విజయానికి ఘన సన్మానం

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక కళ్యాణదుర్గం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికొన్నతో పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి తలారి అభిజ్ఞ సాధించిన విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉధ్యాయిని ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది ఘనముగా సన్మానించి అభినందించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అనేక పోటీలలో భాగంగా క్విజ్, పోటీలో ఐదు మండలాల విద్యార్థిని విద్యార్థులతో తలపడి ప్రథమ స్థానాన్ని కవసం చేసుకున్న చిన్నారి తలారి అభిజ్ఞ కళ్యాణదుర్గం నియోజకవర్గంలోనే, ఒక్కరోజు కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీలో అడుగెడుతున్న చిన్నారిని పలువురు ప్రశంసించారు. తలారి అభిజ్ఞ కృషి పట్టుదల తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహము గైడ్ టీజర్ భాగ్యమ్మ సలహాలతో ఈ విజయం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..

ఇలాంటి పురస్కారాలను అనేకంగా సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ విజయ కుమారి, మూర్తి, ప్రభావతి ప్రశాంతి నాగమణి ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి మరియు తలారి అభిజ్ఞ తండ్రి మరియు పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్ కూడా పాల్గొన్నారు. వచ్చే నెల నవంబర్ 23, 24, 25వ తేదీ తేదీలలో నిర్వహించి అసెంబ్లీ సమావేశాలలో తలారి అభిజ్ఞ పాల్గొంటారు. చివరిగా తలారి అభిజ్ఞ మాట్లాడుతూ నాది ఈ విజయానికి అందరికీ కారకులు మా ఉపాధ్యాయులు ఆశీస్సులు ఉన్నంతవరకు ఇలాంటి విజయాలను మరిన్ని సాధిస్తానని తెలియజేసింది తల్లిదండ్రులు లేక ప్రోత్సాహాన్ని కూడా నేను మరువలేనని తెలియజేసింది.

## ఆర్థిక మంత్రి పయ్యావులకు సన్మానం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఇంటింటికి మంత్రి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విస్తృత పర్యటన చేపట్టిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, పరిపాలన అధికారి శంకర్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి గురువారం ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను రికాటగరైజేషన్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులకు త్వరితగతన పదోన్నతులు కల్పించడమే కాకుండా పంచాయతీ కార్యదర్శుల పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మారుస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వారు మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రిని శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గౌస్ సాహెబ్, రాఘవేంద్ర, అరుణ్ కుమార్, బాల వెంకటేశులు, శ్రీరాములు, సిబ్బంది హరిబాబు పాల్గొన్నారు.

## యర్రగుంట విద్యార్థినికి అసెంబ్లీలో పాల్గొనడానికి అవకాశం

### విద్యార్థి హేమలతకి పలువురు అభినందన



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాజ్యాంగం దినోత్సవాల్లో సంబరాల్లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం ఈ నెల 29న 5 మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాజ్యాంగం మీద వ్యాసరచన వకృత్వ విజ్ఞ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కనేకల్లు మండలం యర్రగుంట గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని హేమలత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన హేమలతను వారి తల్లిదండ్రులను అమరావతిలో నవంబర్ 26న జరిగే విద్యార్థి మాకు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి ప్రభుత్వమే విద్యార్థినికి వారి తల్లిదండ్రులకు అన్ని ఖర్చులు భరిస్తూ అసెంబ్లీలో పాల్గొనడానికి అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా విద్యార్థి హేమలతని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి రాజశేఖర్ ఆధ్వర్యంలో పోటీల్లో గెలుపొంది అసెంబ్లీలో పాల్గొనడానికి అవకాశం సంపాదించుకున్న హేమలతను శాలువా కప్పి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ మాట్లాడుతూ హేమలత ఎంతో తెలివితేటలతో చదువు మీద ఆసక్తితో ఆటల్లోనే కూడా ప్రతిభ కనపరిచింది అన్నారు. ఎర్రగుంట గ్రామానికి విద్యార్థిని పేరు తెచ్చింది అన్నారు. ఈ అమ్మాయి ఇలాగే కష్టపడితే భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అందుకోగలదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.




## ఎంబీఏ ప్రవేశ పరీక్ష పై విద్యార్థులు అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎంబీఏ ప్రవేశ పరీక్ష పట్ల వాణిజ్య విభాగ అధిపతి ఎన్ వెంకటేశులు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి సాంస్క్రిట్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్ వలీ ముఖ్య అతిథిగా హాజరై ఎంబీఏ ప్రవేశ పరీక్ష పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమ సంస్థ నిర్వహించే ఎంబీఏ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు హాజరుకావాలని, ప్రవేశం పొందిన వారికి సమకూర్చే ఉచిత సదుపాయాలను వివరించారు. ఎంబీఏ తో పాటు సాఫ్ట్ వేర్ కోర్సులైన పవర్ బి ఐ, డేటా ఎనలిటిక్స్ నేర్చుకొని అధిక ప్యాకేజీతో ఉద్యోగాలు పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జె కృష్ణవేణి, ఎం సుధాకర్, బి రామాంజనేయులు, యు సీతారాం గుప్తా, డి ప్రభాకర్, జె నాగేంద్ర రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయండి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : గ్రామ/వార్డు సచివాలయాల శాఖ, ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తుంది. తేదీ 23.10.2025 నుంచి 30.10.2025. ఇందుకోసం మీరు మీ సమీపంలోని ఆధార్ కలిగిన సచివాలయం లేదా వేరే ఇతర ఆధార్ కేంద్రాన్ని సంప్రదించి వెంటనే మీ పాప లేదా బాబు యొక్క ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించవలసిందిగా కోరుచున్నామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బ్రహ్మసముద్రం మండల అధికారులకు తెలియజేసిన ఇక్కడ మాత్రం అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పై అధికారులకు తెలియజేయకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో చిన్న పిల్లలు, విద్యార్థులు తల్లిదండ్రులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ విషయాన్ని సోమవారం సంతే కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో తహసీల్దార్ కీ కచ్చితంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అర్జీ ద్వారా తెలియజేయడం జరిగింది.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### లేదంటే బైండోవర్ చేస్తాం : హెచ్చరించిన అర్బన్ సీఐ జయానాయక్



రాయదుర్గం, మేజర్ న్యూస్: యువత చెడు వ్యసనాల బారిన పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, పేకాట, మట్కా, ఇతరత్ర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండకపోతే బైండోవర్ చేస్తామని అర్బన్ సీఐ జయానాయక్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జగదీష్ బాబు, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సుమారు 60 మంది పాత నేరస్తులకు గురువారం ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. జూదం ఆడడం మానాలని మంచి మార్గం వైపు నడవాలని ఆయన సూచించారు. జూదం ఆడి బాగుపడిన వారు ఎవరూ లేరనే విషయాన్ని గుర్తించుకుని, సన్మార్గం వైపు పయనించాలని తెలియజేశారు.

## పోలీసుల విధులు, ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన ఎస్ఐ ఈశ్వరయ్య



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా ఎస్పీ. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గుమ్మగట్ట మండలం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుమ్మగట్ట పి స్ ఎస్ఐ ఈశ్వరయ్య , ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పోలీసుల విధులు, వారు వినియోగించే ఆయుధాలు, పరికరాల పనితీరుపై వివరాలు తెలియజేశారు. రిసెప్షన్ సెంటర్లు, ఎస్హెచ్ఓ కార్యాలయం, విహెచ్ఎఫ్ సెట్స్, డయల్ 100/112 సేవల విధానం, రికార్డుల నిర్వహణతో పాటు వివిధ రకాల తుపా కుల వినియోగం గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవడం భవిష్యత్తులో సమాజ సేవాభావాన్ని పెంపొందిస్తుందన ఎస్ ఐ ఈశ్వరయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీసుల సూచనలు ఆసక్తిగా ఆలకించారు. పోలీసు సిబ్బంది చేసిన స్ఫూర్తిదాయక వివరణలు విద్యార్థుల్లో చైతన్యం గురించి వివరించారు.



## ట్రాఫిక్ ఉల్లంఘనలపై అనంతపురం నాలుగో పట్టణ ఎస్ఐ ప్రసాద్, ముమ్మర తనిఖీలు!!

**జిల్లా ఎస్పీ. జగదీష, ఆదేశాల మేరకు నగరంలో విస్తృత చర్యలు.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ . జగదీష్ గారి ఆదేశాల మేరకు నగరంలోని ప్రధాన కూడళ్ళు, రహదారులు, శివారు ప్రాంతాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నాలుగో పట్టణ ఎస్సై ప్రసాద్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ దళాలు వాహనాల తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ ద్వారా డ్రైవింగ్, మైనర్ల చేతుల్లో వాహనాల నడపడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేశారు. ప్రజల భద్రత కోసం, ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ప్రసాద్ సూచించారు. ఎవరైనా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు.

## నీలకంఠాపురం ఆలయంలో ఘనంగా గోపాష్టమి పూజలు..



**మడకశిర రూరల్ న్యూస్:** కార్తీక మాసం శుక్లపక్షంలో వచ్చే అష్టమి రోజును గోపాష్టమిగా వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా.. సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలోని ఆలయంలో భక్తాదులు గోపాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హిందూ సంప్రదాయం ప్రకారం ఆలయానికి విచ్చేసిన గోవుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ గోపాష్టమి పూజ కార్యక్రమాల్లో నీలకంఠాపురం రఘువీరారెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## పాపంపేట సోత్రం భూముల అక్రమ జిపిఏలను రద్దు చేయాల్సిందే

**- జిల్లా రిజిస్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నాలో జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పాపంపేట సోత్రం భూములను అక్రమంగా జిపిఏ చేసిన సబ్ రిజిస్టర్ ను సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ పాపంపేట సోత్రం భూముల్లో భూ కబ్జాదారులు గత నాలుగు నెలల నుంచి అక్రమంగా జిపిఏ చేయించుకుని.. ఖాళీ స్థలాల్లో బోర్డు నాటి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆ స్థలాల్లో అనేకమంది పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగ, ఉపాధ్యాయుల కష్టార్జితంతో హక్కుదారులతో భూములు కొనుగోలు చేసి 50 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారని, ప్రస్తుతం కొన్ని నెలలుగా ఈ భూమి మాదనీ అని ఈ భూమిని ముగ్గురు వ్యక్తుల పైన జిపిఏ చేయించి వారి ద్వారా ఈ భూములను ఆక్రమించుకోవాలని ఒక దుష్ట ఆలోచనతో ప్రయత్నం చేస్తున్నారని, ఇందుకు




సహకరించిన రెవెన్యూ, రిజిస్టర్ కార్యాలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు అండగా నిలిచేందుకు సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కే. రామకృష్ణ రేపటి రోజున పాపంపేటలో బాధితులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారని, జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు సి. మల్లికార్జున, జి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ, శ్రీరాములు, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, లింగమయ్య, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి జీవితం నేటి సమాజానికి ఆదర్శం

**- పుస్తక ఆవిష్కరణ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్, రాయలసీమ రాజకీయ ఋషి , మాజీ ఎమ్మెల్సీ దేవి రెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని మూడోవ రోడ్డులో ఉన్న జి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలులో దేవి రెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్రీయ స్వయంసేవ రాష్ట్ర కార్య నిర్వహన కమిటీ సభ్యులు యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రథమ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీదేవి రెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి 36వ వర్ధంతినీ పురస్కరించుకొని జీవిత పుస్తకాన్ని ఆవిష్కరించడం తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు.సూర్య ప్రకాశ్ రెడ్డి రాయలసీమలోనే ఆనాడు రాజకీయ రుషి పేరు ఉందని, అజాతశత్రువు, ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ అరాచక పాలనలో జైల్లో ఉండి ఆయన ఎమ్మెల్సీగా గెలిచారన్నారు. ఎమ్మెల్సీగా దేవి రెడ్డి గెలిచిన జీవన ప్రయాణం చాలా సాధారణంగా ఉండేదని, ప్రజా సమస్యల పై నిరంతరం రాజకీయాలకతీతంగా .. ఎవరికి దగ్గరికి వెళ్లినసమస్య పరిష్కారం దొరికేదన్నారు. చాలామంది ఆనాడు కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డినీ రాజకీయ గురువుగా భావించే వాళ్ళని, మర్రి చెన్నారెడ్డి లాంటివాళ్ళు సూర్య ప్రకాష్ రెడ్డి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూడలేక ఆర్థికంగా ఆదుకుంటామని ముందుకు వచ్చినా కూడా ఉచితంగా వచ్చే ఏ డబ్బులు కూడా నాకు విషంతో సమానమని చెప్పి.. వారు ఇచ్చిన చెక్కులను ఈనాటి కూడా ఖాళీగా వారి నివాసంలో ఉండడం ఆశ్చర్యకరమని తెలిపారు. ఇలాంటి మహనీయులు నేటి సమాజానికి ఆదర్శం కావాలని ఆయన జీవిత పుస్తక ఆవిష్కరణలో అనేక విషయాలు నేటి సమాజం చదివి తెలుసుకోవాలని మాధవ్ తెలిపారు.రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రాంత కార్యకారిణి సభ్యులు



యుగంధర్ జి మాట్లాడుతూ తెలుగు ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ పుస్తక ఆవిష్కరణ లో దేశం కోసం అనేకమంది ప్రచారకులు కుటుంబాలను వదిలి తమ వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి దేశం కోసం ఎంతోమంది ఆంధ్రప్రదేశ్లో స్వయంసేవకులు దేశానికి సేవ చేశారని, ఎమర్జెన్సీ సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆంధ్రప్రదేశ్ సంబంధించిన అనేకమంది అరెస్టు లు అయ్యారని తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సేవా కార్యక్రమాల్లో మతాలకు కులాలకు అతీతంగా సేవలు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక మంది పేద విద్యార్థుల కోసం ఉచితంగా కళాశాలలు నడుపుతున్నామని, ఉచిత వైద్యం కోసం హాస్పిటల్స్ ఉన్నాయని, చరిత్ర కలిగిన దేవాలయాల పున నిర్మాణం కోసం ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తామని, నిస్వార్థ సేవ,నిశ్శబ్ద త్యాగాల గాథ రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యవాహ హిమాకర్ , సత్యమూర్తి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, వడ్డీ విజయ సారధి, జగదీష్, కొనకొండ్ల రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు చిరంజీవి రెడ్డి, పరుచూరి రమేష్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, చర్లపల్లి నరసింహారెడ్డి , వాల్మీకి కుళ్ళయప్ప, అశోక్ రెడ్డి,నరేష్, జూటూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.